


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 847 పీఏసీఎస్‌లకు కమిటీల నియామకం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 847 ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలకు కమిటీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 30 వరకు పదవిలో కొనసాగనున్నట్లు స్పష్టం చేసింది.



# హంద్రీనీవాలో కృష్ణమ్మ పరవళ్లు

### మనసు పులకరిస్తోంది: సీఎం చంద్రబాబు

హంద్రీనీవాలో కృష్ణమ్మ పరవళ్లపై సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 6 లక్షల ఎకరాలకు సాగు నీరందించే హంద్రీ-నీవా ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్లు చూసినా మనసు పులకరిస్తోంది.

ప్రతి ప్రాజెక్టు నిండేలా.. ప్రతి చెరువుకు నీరందేలా... చివరి భూములను సైతం తడిపే లా.. అత్యధిక సామర్థ్యంతో హంద్రీ-నీవా కాల్వల్లోని నీటి ప్రవాహాలు రైతన్నల ఆశలు, ఆకాంక్షలను తీరుస్తున్నాయి. రికార్డు సమయంలో కాల్వల విస్తరణ చేపట్టిన కారణంగానే ఈ సీజన్లో చివరి భూములకు నీరందించాలనే మా కల సాకారమవుతోంది. రైతుల సంతోషం మా సంకల్పానికి మరింత బలాన్నిస్తోంది.. అంటూ పోస్ట్ చేశారు.



## తాండవ ఆయకట్టుకు నీరు విడుదల

- పాల్గొన్న స్పీకర్ అయ్యన్న, అనిత
- వైసీపీ పాలనలో ప్రాజెక్టుపై నిర్లక్ష్యం
- మరమ్మతులు చేయలేదని మండిపాటు

2

## మూలపేట పోర్టు నిర్వాసితులకు సౌకర్యాలు



- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రూ.32 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నౌపడను మోడల్ కాలనీగా తీర్చదిద్దుతామని వెల్లడి
- పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశం

2

## టీడీపీతోనే బీసీల జీవితాల్లో వెలుగులు

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు
- త్వరలో నీరాపై నిర్ణయం



2

# అన్నదాత సుఖీభవ విజయోత్సవం




- నిధుల మంజూరుతో రైతుల్లో హర్షం
- రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు
- మాట నిలుపుకున్న చంద్రన్నకు జేజేలు
- వైసీపీ పాలనలో దగా చేశారని ధ్వజం

అమరావతి(చైతన్యరథం): ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో రైతులు రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్లతో విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో జరిగిన ర్యాలీల్లో మంత్రులు పాల్గొంటున్నారు. కొండపి నియోజకవర్గంలో జరిగిన ట్రాక్టర్లతో ర్యాలీలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పాల్గొన్నారు. శ్రీకా కుళం జిల్లా సీతంపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలకు పెద్దఎత్తున రైతులు తరలివచ్చారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నదాతను దగా చేశారని మండిపడుతున్నారు. గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో పాటు ఎరువుల వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ధ్వజమెత్తుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రైతులకు మేలు చేస్తూ భరోసా ఇస్తున్నారని ఆనందం వ్యక్తం చేస్తు న్నారు.

# ఆట కట్టు

- ముగిసిన ఆడుదాం ఆంధ్రా విచారణ
- అప్పటి మంత్రి అవినీతిపై నిజాలు నిగ్గు
- నేడు ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక
- వెలుగులోకి సంచలన విషయాలు



2

*గత ప్రభుత్వంలో 'ఆడుదాం ఆంధ్రా' అవినీతిపై విజిలెన్స్ విచారణ పూర్తి అయింది. సోమవారం ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు తెలుస్తోంది. ఆడుదాం ఆంధ్రాలో సుమారు రూ. 40 కోట్ల మేర నిధులు దుర్వినియోగం అయినట్టు విజిలెన్స్ విభాగం నిగ్గు తేల్చినట్లు సమాచారం. నివేదిక పరిశీలన అనంతరం కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.*

## జగన్ పాలనలో రైతులు మోసపోయారు

నేడు కూటమి అండగా ఉంటుంది

రాజముద్రతో వారికి కొత్త పాస్ పుస్తకాలు

మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

2





## భూమన అరెస్టుకు కౌంట్ డౌన్ స్టార్ట్

- తండ్రి, కొడుకులను ఎవరూ కాపాడలేరు
- భూమని మింగిన రాక్షసుడు ఆయన
- ఆక్రమణల చిట్టాపై విజిలెన్స్ నివేదిక సిద్ధం
- కబ్జా చేయలేదని ప్రమాణం చేయగలరా?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సవాల్

2

# తాండవ ఆయకట్టుకు నీరు విడుదల

- పాల్గొన్న స్పీకర్ అయ్యన్న, అనిత
- వైసీపీ పాలనలో ప్రాజెక్టుపై నిర్లక్ష్యం
- మరమ్మతులు చేయలేదని మండిపాటు




అనకాపల్లి(చైతన్యరథం): జిల్లాలోని మేజర్ ప్రాజెక్టు తాండవ రిజర్వాయర్ నుంచి ఆయకట్టుకు నీటిని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్య క్రమం నిర్వహించారు. స్పీకర్ మాట్లాడుతూ నర్సీపట్నం, పాయక రావుపేట, కాకినాడ జిల్లా ప్రాంతాలకు తాండవ ప్రాజెక్టు ద్వారా పంటలకు నీరు అందుతుంది. గత ప్రభుత్వ కాలంలో తాండవను నిర్లక్ష్యం చేశారు. 7 లక్షలతో గేట్లు మరమ్మతులు చేయలేకపోయా రని విమర్శించారు. ఈసారి వర్షపు నీటిని పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలి. తాండవ జలాశయం ద్వారా సుమారు 51,465 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇందులో అనకాపల్లి జిల్లాలో 32,689 ఎకరాలకు, కాకినాడ జిల్లాలో 18,776 ఎకరాలకు నీరు సరఫరా అవుతుంది. హోంశాఖ మంత్రి అనిత ద్వారా రూ. 2.10 కోట్ల విపత్తు నివారణ నిధితో 18 అభివృద్ధి పనులు చేపట్టా రు. అదనంగా రూ.4.20 కోట్లతో 57 పనులు మంజూరై ఇప్పటి వరకు 30 పనులు పూర్తయ్యాయి. ఆయకట్టుకు 60 రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయి. గత ఏడాది పలు పనులతో మొత్తం రూ.8 కోట్ల వ్యయంతో తాండవ ప్రాజెక్టు అభివృద్ధి జరి గింది. తాండవ జలాశయం పూర్తి సామర్థ్యం 4.96 టీఎంసీ కాగా, ప్రస్తుతం నీటి నిల్వ 2.92 టీఎంసీ ఉంది. కాబట్టి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. నాతవరం నుంచి తాండవ జలాశయం వరకు సుమారు రూ.8 కోట్లతో రోడ్లు భవనాల శాఖ ద్వారా త్వరలో రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు.

**రైతులకు అధిక ప్రాధాన్యం: అనిత**

హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ తాండవ రిజ ర్వాయర్ నీటివిడుదల కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమని తెలిపారు. గత ప్రభుత్వంలో తాండవ రిజర్వాయర్‌ను పట్టించు కోలేదు, గేట్ల మరమ్మతులు కూడా చేయలేదు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో రిజర్వాయర్ గేట్లను మరమ్మతులు చేశారు. ఈ రిజర్వాయర్ ద్వారా 50వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాల రైతులు దీనిపై ఆధారపడ్డారు. రైతుల కు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పంటలకు గిట్టు బాటు ధర కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ జీవి వెంకటరమణ, తుని మార్కెట్ యార్డ్ చైర్మన్, జనసేన నియోజ కవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర, నాతవరం మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి రమణ, అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే బీసీల జీవితాల్లో వెలుగులు



- ఆవిర్భావం నుంచి పార్టీ వెన్నంటి నిలిచారు
- త్వరలో నీరాపైనా నిర్ణయం తీసుకుంటాం
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- గీత కులాల ఆధ్వర్యంలో కృతజ్ఞతా ర్యాలీ

మచిలీపట్నం(చైతన్యరథం): బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా, సామా జికంగా, ఆర్థికంగా తోడ్పాటు అందించే ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గీత కులాలకు మద్యం షాపుల్లో 10శాతం షాపులు కేటాయించ డమే కాకుండా లైసెన్సు ఫీజులో కూడా 50శాతం సబ్సిడీ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో బార్‌లలో కూడా 10శాతం గీత కులాలకు కల్పిస్తున్నట్లు తెలిపారు. మచిలీపట్నంలో ఆదివారం గీత కార్మికుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కృతజ్ఞతా ర్యాలీలో పాల్గొన్నారు. బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ నుంచి రుద్రవరం వరకు గీత కార్మికులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. రుద్రవరంలో తాటి చెట్లకు గీత కార్మికులు పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కార్మికులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే బీసీల జీవితాల్లో వెలుగులు సాకారమయ్యాయన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా బీసీలు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి వెన్నంటి నిలిచారని పేర్కొన్నారు. వారిని అన్ని రకాలుగా ఆదుకునేందుకు తెలుగుదే శం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల హామీ మేరకు మద్యం షాపుల్లో 10 శాతం షాపులను లైసెన్సు ఫీజులో 50 శాతం రాయితీతో కేటాయించడం సాహ సోపేతమైన నిర్ణయం అన్నారు. ఈ నిర్ణయంతో రూ.110కోట్ల వరకు గీత కులాల వారికి మేలు చేశామన్నారు. త్వరలోనే ప్రకటించనున్న బార్ పాలసీలో కూడా గీత కులాల వారికి 10శాతం బార్లను కేటాయించామని తెలిపారు. గతంలో చెట్టుపై నుంచి పడి చనిపోయిన వారికి జీవిత బీమా, గాయాలపాలైన వారికి ఆర్థిక సాయం, దివ్యాంగులైన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాం. కల్లుగీత వృత్తిని కాపాడుకునేందుకు అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నాం. నీరా పరిశ్రమ ఏర్పాటుపై అధ్యయనం చేస్తున్నాం. త్వరలోనే నీరాపై నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపైనా ఉందన్నారు. బీసీలందరికీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలపేట పోర్టు నిర్వాసితులకు సౌకర్యాలు



- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- రూ.32 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- నౌపడను మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- పనులు సకాలంలో పూర్తిచేయాలని ఆదేశం

శ్రీకాకుళం/టెక్కలి(చైతన్యరథం): జిల్లాలో నిర్మాణంలో ఉన్న మూలపేట పోర్టు నిర్వాసితులకు ఆధునిక సౌకర్యా లతో కూడిన పునరావాస కాలనీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆదివారం నౌపడ వద్ద నిర్మించనున్న ఆర్‌ఆర్ కాలనీల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాలనీలో రహదా రులు, డ్రైనేజీలు, పాఠశాలలు, ఆలయాలు, విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాలు, వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.32 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. పోర్టు కోసం భూములిచ్చిన మూలపేట, విష్ణుచక్రపురం గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని ఆర్‌ఆర్ కాలనీలో మెరుగైన సౌకర్యాలను అందు బాటులోకి తీసుకువస్తామని చెప్పారు. పనులు సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన స్థితి కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఎం.సురేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఎస్.రామకృష్ణ, విద్యుత్ డీఈ నరసింహ కుమార్, ఏఈ సిహెచ్.కృష్ణమూర్తి, ఏఈ డి.శశిభూషణ్ రావు, హేమసుందర్, ఎంపీడీవో జయంత్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో రైతులు మోసపోయారు

- నేడు కూటమి అండగా ఉంటుంది
- రాజముద్రతో వారికి కొత్త పాస్ పుస్తకాలు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

కొండపి(చైతన్యరథం): రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశంజిల్లా జరుగుమల్లి మండ లం కామేపల్లిలో అన్నదాత సుఖీభవ కృతజ్ఞతలో భాగంగా భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రితో పాటు మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోంది. విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలో నూ రైతులకు అండగా ఉంటున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు ఖాతాల్లో డబ్బులు జమచేస్తు న్నాం. రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నాం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారు. కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చారు. గత ఐదేళ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డా రు. దీనికి కారణం జగన్. జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసు పుస్తకాలపైనా తన బొమ్మ వేసుకున్నారు.. మేం రాజ ముద్రతో రైతులకు కొత్తపాస్ పుస్తకాలు ఇస్తున్నాం. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు.




చైతన్యరథం

# కైకలూరును కృష్ణా జిల్లాలోనే కొనసాగించండి

**- సీఎంకు అంబుల వైష్ణవి విజ్ఞప్తి**

ఏలూరు (చైతన్యరథం): కైకలూరు నియోజకవర్గాన్ని కృష్ణా జిల్లాలోనే కొనసాగించాలని రాజధాని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. గత వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో సాగు, తాగునీరుకు కైకలూరు ప్రాంత రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గాన్ని ఏలూరు జిల్లాలో విలీనం చేయడం వల్ల నీటి యుద్ధాలు తప్పవని గతంలో ఈ నియోజకవర్గ ప్రజలు వేడుకున్నా.. గత ప్రభుత్వం వారి మాట లను మాత్రం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఆదివారం కైకలూరులో అంబుల వైష్ణవి విలేకరులతో మాట్లాడారు. భౌగోళి కంగా ప్రభుత్వ శాఖలన్నీ కృష్ణా జిల్లాలోనూ పరిపాలన ఏలూరు జిల్లాలో జరగడంతో ఈ ప్రాంత ప్రజలతోపాటు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ మేరకు కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలను తిరిగి కృష్ణా జిల్లాలో కలిపేందుకు ఏర్పాటు చేసిన



సబ్ కమిటీతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి వినతిపత్రం అందజేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆమె పిలుపు నిచ్చారు. ఆ క్రమంలో ప్రతి ఒక్కరూ రూ.116 విరాళం అందించి రాజధాని నిర్మాణానికి సహకరించాలని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి విజ్ఞప్తి చేశారు.

**ఎవరీ అంబుల వైష్ణవి..**

గతంలో రాజధాని అమరావతి పరిరక్షణ సమితి (ఐకాస) నేతలకు కృష్ణాజిల్లా ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి ఎకరం భూమి విరాళంగా అందజేశారు. తన తండ్రి నుంచి ఆమెకు సంక్రమించిన ఆస్తిలో ఎకరం భూమికి సంబంధించిన పత్రాలను టీడీపీ అధినేత చంద్రబాబు అందజేశారు. అలాగే గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధాని అమరావతి నిర్మాణం కోసం తన వంతుగా అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. దీంతో రాజధాని బ్రాండ్ అంబాసిడర్‌గా అంబుల వైష్ణవి పేరును సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. అనంతరం తాను చదువుకుంటున్న పాఠశాలను రూ.4 లక్షలతో అభివృద్ధి చేసింది. అలాగే 400 మొక్కలు నాటి పర్యావర ణాన్ని పరిక్షించాలని గతంలో పిలుపునిచ్చారు.

## కడప-బద్వేల్ మధ్య
# కూలిన కల్వర్టు

**- ప్రత్యామ్నాయ రోడ్డు సిద్ధం చేయాలి**

**- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం**



కడప/అమరావతి (చైతన్యరథం): కడప - బద్వేల్ రోడ్డు మార్గం లో లంకమల అటవీ ప్రాంతంలో కల్వర్టు కూలడంతో ప్రయాణి కులకు అంతరాయం కలగ కుండా ప్రత్యామ్నాయ ఏర్పా ట్లు చేయాలని రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ద న్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నా యంగా మరో రహదారిని తక్షణమే సిద్ధం చేయాలని ఆదేశిం చారు. ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో హెవీ వెహికల్స్ సైతం ప్రయాణించే విధంగా రోడ్డు నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయా లని సూచించారు. కాగా ప్రత్యామ్నాయ రోడ్డు మార్గంలో జంగిల్ క్లియరెన్స్, రోడ్ లెవెలింగ్ పనులను ఆర్ అండ్ బీ శాఖ శాఖ అధికారులు పూర్తిచేశారు. అదే సమయంలో ఈ కల్వర్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా నూతన ప్రతి పాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.

# భూమన అరెస్టుకు కౌంట్ డౌన్ స్టార్ట్

- తండ్రి, కొడుకులను ఎవరూ కాపాడలేరు
- భూమిని మింగిన రాక్షసుడు ఆయన
- ఆక్రమణల చిట్టాపై విజిలెన్స్ నివేదిక సిద్ధం
- కబ్జా చేయలేదని ప్రమాణం చేయగలరా?
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి సవాల్



తిరుపతి (చైతన్యరథం): వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డితో పాటు ఆయన కుమారుడు అభినయరెడ్డికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ వార్నింగ్ ఇచ్చారు. వారి అరెస్టుకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందన్నారు. వారిని ఎవరూ కాపాడ లేరని కుండబద్దలు కొట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలం టూ వారికి సందర్భంగా ఆయన హితవు పలికారు. ఆదివారం తిరుపతిలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ విలేకర్లతో మాట్లాడారు. భూ ఆక్రమణ, టీడీఆర్ బాండ్ల కుంభకోణం, దొంగ ఓట్ల నమోదు, మద్యం కుంభకోణం తదితర కేసుల్లో వీరిద్దరు త్వర లో అరెస్టు కాబోతున్నారని తెలిపారు. భూమన కరుణాకర్ రెడ్డి ఆక్రమణల చిట్టా మొత్తం.. ఆధారాలతో సహా ప్రభుత్వం వద్ద ఉన్నాయని వివరించారు. అందుకు సంబంధించిన విజిలెన్స్ నివే దిక సిద్ధమైందన్నారు. తనపల్లె రోడ్డులోని సర్వే నెంబర్ 479లో 9 ఎకరాలు భూమన కబ్జా చేశారని విమర్శించారు. భూమిని మింగిన భూ రాక్షసుడు కరుణాకర్‌రెడ్డి అమాయకమైన ముఖం పెట్టుకుని నీచ నికృష్ట పనులు చేస్తూ నీతి కబుర్లు చెబు తాడంటూ పట్టాభిరామ్ వ్యంగ్యంగా అన్నారు. తిరుమలలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామి ముందు నిలబడి.. తాను కబ్జా చేయలేదని ప్రమాణం చేయగలడా? అంటూ భూమనకు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. జిరాక్స్ షాపు పెట్టుకున్న వ్యక్తి.. ఇన్ని కోట్ల రూపాయలు ఎలా సంపాదించాడు? అంటూ సందేహం వ్యక్తం చేశారు. నీతిగా ఒక్క రూపాయి కూడా సంపాదించలేమన్నారు. భూమ న వారి అక్రమాలు ప్రపంచం మొత్తానికి తెలియాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ఉన్న సమయంలో ఆయన కుటుంబసభ్యుల పేరుతో ఏకంగా 21 ఆస్తులు రిజిస్ట్రేషన్లు జరిగాయని పట్టాభిరామ్ వివరించారు. మాస్టర్ ప్లాన్ పేరుతో దోచుకోవడానికి మాస్టర్ ప్లాన్ వేశారని మండిపడ్డారు. భూమన కరుణాకర్ రెడ్డి తాను చెడిపోవటమే కాకుండా... కొడుకును వీధి రౌడీలా తయారు చేశాడంటూ ఎద్దేవా చేశారు. తిరుపతి ఉప ఎన్నికల సమయంలో చంద్రమౌళీశ్వర్‌రెడ్డిని అడ్డం పెట్టుకుని దాదాపు 35 వేల దొంగ ఓట్లను చేర్చాడంటూ భూమనపై ఆయన నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యం అనే పదాన్ని ఈ మధ్య భూమన ఎక్కువగా వాడుతున్నాడంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్యం అనే మాటను వాడటానికే భూమన అనర్హుడని ధ్వజమెత్తారు. దళిత బిడ్డ పవన్‌ను కొట్టి అన్న కొట్టాడని బలవంతంగా అతని వద్ద చెప్పించారన్నారు. రేపు మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సైతం ఇలాగే చెబుతారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

# ఏపీలో వివాహానికి
# తెలంగాణ మంత్రులు



మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరిలో జరిగిన వివాహా నికి తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రు లు హాజరయ్యారు. తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడు ప్రసన్నకుమార్, మంగళగిరి మండలం నూతక్కి గ్రామానికి చెందిన మాధవరెడ్డి కుమార్తె వెన్నెలతో వివాహమైంది. ఈ వేడుకకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమకుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, వాకిటి శ్రీహరి, పలువురు ఎమ్మెల్యేలు అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలీప్యాడ్ వద్ద దిగారు. వారికి జనసేన పార్టీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్లడానికి హెలిప్యాడ్ వద్దకు వచ్చిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పంపించిన కొండపల్లి బొమ్మలను జనసేన పార్టీ నేతలు అందజేశారు.

# ముగిసిన ఆడుదాం ఆంధ్రా విచారణ

**- అప్పటి మంత్రి అవినీతిపై నిజాలు నిగ్గు**

**- నేడు ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక**

**- వెలుగులోకి సంచలన విషయాలు**



అమరావతి (చైతన్యరథం): 'ఆడుదాం ఆంధ్రా' అవినీతిపై విజిలెన్స్ విచారణ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. సోమ వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్న ట్లు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రాలో సుమారు రూ.40 కోట్ల మేర నిధులు దుర్వినియోగం అయినట్టు విజిలెన్స్ విభాగం నిగ్గు తేల్చినట్లు సమాచారం. నివేదిక పరిశీలన అనంతరం కేసు నమో దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఈ కార్యక్రమం కింద 47 రోజుల్లో వందల కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు గుర్తించారు. 2023 డిసెంబర్‌లో ఆడుదాం ఆంధ్రా క్రీడలను ప్రారంభించగా అప్పట్లో ఆ పథకానికి రూ.125 కోట్ల నిధులను కేటాయించింది అప్పటి ప్రభుత్వం. కాగా ఆడుదాం ఆంధ్రాలో అవకతవకలు జరిగాయని, విచారణ జరపాలని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీలో పలు వురు ఎమ్మెల్యేలు కోరడంతో ప్రభుత్వం విజిలెన్స్ అధికారులను విచారణకు ఆదేశించింది. విచారణ చేపట్టిన అధికారులు సంచల న విషయాలు బయటపెట్టారు. కొన్ని జిల్లాల్లో కలెక్టర్లు ఆడుదాం ఆంధ్రా కోసం అదనంగా నిధులు కేటాయించినట్టు విజిలెన్స్ విభాగం తేల్చింది. పబ్లిసిటీ కోసం ఆయా వస్తువులపై బ్రాండెడ్ స్టిక్కర్లు, క్రీడాకారులకు నాసిరకం కిట్లు సరఫరా చేసినట్టు దర్యాప్తు లో వెల్లడైనట్లు తెలిపింది. అయితే విజేతలుగా కూడా.. వైసీపీ కార్యకర్తలనే ఎంపిక చేసినట్లు అధికారులు గుర్తించారు. మాజీ సీఎం జగన్ హయాంలో 47 రోజుల్లో వందల కోట్లు ఖర్చు చేసిన ట్లు అధికారులు చెప్పుకొచ్చారు. కొత్త శాప్ చైర్మన్ ఛార్జ్ తీసుకునే లోపలే కొంతమంది అధికారులు వివరాలు డిలీట్ చేసినట్లు పేర్కొ న్నారు. అప్పటి క్రీడా మంత్రి రోజా, ఆమె సోదరుడు పాత్రపైనా ఆధారాలను విజిలెన్స్ విభాగం సంపాదించి నట్లు తెలుస్తోంది. అలాగే అప్పటి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపైనా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నివేదికలో పలు ఆధారాలను కూడా అధికారులు పొందు పరిచినట్లు సమాచారం. విజిలెన్స్ అధికారుల నివేది కను పరిశీలించి ప్రభుత్వం ఏసీబీ విచారణకు అప్పగించే అవకాశం ఉంది.

# దళితులపై దమనకాండ జగన్‌రెడ్డి నైజం

- ఐదేళ్ల పాలనలో ఎన్నో అఘాయిత్యాలు
- ఎక్కడ తిరిగినా వారు అడ్డుకోవడం ఖాయం
- కావాలనే లోకేష్,రవిపై సతీష్‌రెడ్డి విమర్శలు
- ఆయనకు అవినాష్, జగన్ వల్లే ప్రాణహాని
- ఏం జరిగినా వారిద్దరే కారణమవుతారు
- పులివెందుల గడ్డపై టీడీపీ జెండా ఖాయం
- మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



పులివెందుల (చైతన్యరథం): దళితులపై అరాచకాలు, వేధింపు లు, హత్యలు, దాడులు, అత్యాచారాలతో దమనకాండ సృష్టించడం జగన్‌రెడ్డి నైజమని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు ధ్వజమెత్తారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వైసీపీ నేతలు దళితులపై చేస్తున్న అరాచకాలపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలన లో దళితులపై చేసిన అరాచకాలు చాలవన్న ట్లుగా అధికారం కోల్పోయిన తర్వాత కూడా దళితులను వేధించడం, నిర్బంధించడం, చంపే స్తామని బెదిరించడం వంటి దుర్మార్గపు చేష్టలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని మండిప డ్డారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా వారికి ఉన్నత స్థానాన్ని కట్టబెట్టారు..నా ఎస్సీలు, నా ఎస్టీలు వేధించి చంపారు..దళితులను ఓటు బ్యాంకు గా చూస్తున్నారు తప్ప జగన్‌రెడ్డి వారికి చేసిందేమీ లేదన్నారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదు..దళితులపై దమనకాండ ఆగలేదు. భూమన అనుచరులు దళిత యువకుడిని చిత్రహిం సలు పెట్టి చంపేస్తామని బెదిరించారు. దళిత నాయకులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టిన నీచ చరిత్ర జగన్‌దని ధ్వజమెత్తారు. భూమన అనుచరులను పార్టీ నుంచి కూడా సస్పెండ్ చేయరా? బహిష్కరించరా? అభినయ్‌రెడ్డి తన సొంత ఇంటిలో ఇంతటి దుర్మార్గానికి పాల్పడితే చర్యలు తీసుకోరా? అని ప్రశ్నించారు. జగన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి, రాజకీయ వ్యవస్థకు చాలా ప్రమాదకర మని వ్యాఖ్యానించారు. జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికలు ఆగవన్నారు.

***సతీష్‌రెడ్డికి వారి నుంచే ప్రాణహాని***

వైసీపీ అధికారంలో ఉండగా పులివెందుల పులకేశి సతీష్‌రెడ్డి నోరు తెరిస్తే మీసం, రోషం, పౌరుషం, పులివెందుల కోసం ప్రాణా లిస్తానని విర్రవీగాడు. ఈరోజు తన మీద దాడి చేస్తున్నారు..నారా లోకేష్, బీటెక్ రవి చంపాలని చూస్తున్నారని ప్రెస్‌మీట్ పెట్టి ఆరో పణలు చేస్తున్నాడు. ఆయన ఓ పిచ్చికుక్క. ఇలాంటి పిచ్చికుక్కలను చంపాల్సిన అవసరం ఎవరికీ లేదన్నారు. ప్రజలకు చేటు కలిగించే పిచ్చి కుక్కలను ప్రజలే తరిమి తరిమి కొడతారని స్పష్టం చేశారు. త్వరలో వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డి జైలుకు వెళ తాడు..అతని స్థానంలో కడప పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తా నని సతీష్‌రెడ్డి అంటున్నాడని తమ దృష్టికి వచ్చింది. ఈ విషయం అవినాష్‌రెడ్డికి కూడా తెలిసింది. మద్యం కుంభకోణంలో జగన్‌రెడ్డి అరెస్టు అయితే పులివెందుల అసెంబ్లీ స్థానంలో పోటీ చేస్తానని మీరు చేసిన వ్యాఖ్యలు రికార్డుతో సహా అవినాష్ రెడ్డి, జగన్‌రెడ్డి దగ్గరకు వెళ్లాయి. దాంతో వారు ఏమైనా చేస్తారేమో అనే భయం తో కూటమి ప్రభుత్వం, లోకేష్, బీటెక్ రవిపై విమర్శలు చేస్తున్నా రన్నారు. మిమ్మల్ని ఏదో చేయాల్సిన అవసరం వారికి లేదు. రాజమౌళి డైలాగులు, రోషం, పౌరుషం ఎక్కడికి పోయాయి? రాత్రికి రాత్రే ఏమైంది? నీ మాటలు నీకే వినిపించారా? లేదంటే నిన్ను చంపేస్తామని బెదిరించారా? అని ప్రశ్నించారు. పులివెందుల గడ్డ మీద టీడీపీ జెండా రెపరెపలా డుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిరిజన నాయకులు ధారూనాయక్ ఉన్నారు.

# దళితులపై వైసీపీ అరాచకాలు సాగవు

- జగన్‌రెడ్డికి వారు బానిసలు కావాలా?
- ఐదేళ్ల పాలనలో ఎన్నో దాష్టీకాలు
- తిరుపతిలో యువకుడిపై దాడి హేయం
- టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్



అమరావతి (చైతన్యరథం): ఇటీవల తిరుపతి పట్టణంలో భూమన కరుణాకర్‌రెడ్డి, అతని కుమారుడు, అనుచరులు కలిసి పవన్ అనే ఒక దళిత యువకుడిపై కర్రలు, లాఠీలతో విరుచుకుపడడం దారుణమని టీడీపీ అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ ఒక ప్రకటనలో ఖండించారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు దళితులు, దళిత మహిళలు, దళిత అధికారులు, దళిత డాక్టర్లు, జడ్జీలు, న్యాయమూర్తులపై అనేకసార్లు దాష్టీకాలు చేశారని ధ్వజమెత్తారు. జామకాయ కోశాడని అనపర్తిలో ఓ దళితుడిని ఉరితీసి చంపారు. మందుల రేట్లు పెంచారని ప్రశ్నించినందుకు ఓంప్రకాశ్‌ను ఉరి తీసి చంపారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడ్ని చేసి చంపారు..ఓ మహిళా డాక్టర్‌పై దాడి చేశారు..ఇలా అనేక అఘాయిత్యాలకు పాల్పడిన కేసులు వైసీపీ హయాంలో కోకొల్లలు. ఆ కేసులకు విచారణ లేదు.. శిక్షలు లేవన్నారు. దళితులకిచ్చే పారితోషికాన్ని కూడా జగన్ ఇవ్వలేదు. జగన్ దళితులకు ఎకరం భూమి ఇస్తానని చెప్పి మోసం చేశాడు. దళితులను మోసం చేసిన వారిని జైల్లో పెడతానన్నాడు. దళత బాధితుల ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇస్తానన్నాడు. రకరకాల మాయమాటలు చెప్పి ఏ ఒక్క బాధితుడికి న్యాయం చేయలేదన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లు దళితులపై దాడులు నిరాటంకంగా సాగాయన్నారు. కూట మి ప్రభుత్వం వచ్చాక ఈ దాడులకు చెక్ పెట్టింది. వైసీపీ పవర్ పోయినా ఈ 14 నెలలు అదే మదంతో వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భూమన కరుణాకర్‌రెడ్డికి, అతని కుమారుడికి, అనుచరులకు దళితులపై దాడులు చేసే అధికారం ఏవరిచ్చారు? వైసీపీ నాయకులకు దళితుల ఓట్లు కావాలి కానీ దళితులొద్దు. దళితులు మీకు బానిసలవ్వాలా? మీ ఇంటి కుక్కల్లాగా పడి ఉండా లా? అని ప్రశ్నించారు.

**టీడీపీ హయాంలో దళితులకు న్యాయం**

తెలుగుదేశం ప్రభుత్వం గతంలో పెట్టిన 29 సంక్షేమ పథకాల ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. గతంలో తెలుగుదేశం ప్రభు త్వం అనేక మంది దళితులను రాజకీయంగా పైకి తెచ్చింది. ఎన్టీఆర్ హయాంలో పి.మహేంద్రనాథ్ అనే దళితుడిని మొట్ట మొదటి రెవెన్యూ మంత్రిని చేశారు. బాలయోగిని లోక్‌సభ స్పీకర్ గా చేసింది కూడా టీడీపీనే. జగన్ దళితులకు మేనమామ అని చెప్పి కంస మామగా మారాడు. వైసీపీ నాయకులు దళిత సమా జానికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. వైసీపీలోని దళిత నాయకులకు కించిత్తు చిత్తశుద్ధి కూడా లేదు..ఇప్పటికైనా వైసీపీ లోని దళిత నాయకులు మారాలని హితవుపలికారు. నెత్తిమీద పుండ్లతో చీము కారుతున్న వ్యక్తి నెత్తిని జగన్ ముద్దాడాడని జుగు ప్సాకర జూపూడి ప్రభాకర్‌రావు గొప్పలు చెప్పుకుంటున్నారు. జూపూడి లాంటి వారు జగన్ పంచన చేరి దళిత జాతికి ద్రోహం చేస్తున్నారు.

జూపూడి మాల మహానాడు పేరుతో కోట్లు పోగు చేసుకున్నది నిజం కాదా? వైసీపీలో ఉన్న దళిత నాయకులు ఇప్ప టికైనా కళ్లు తెరవాలని సూచించారు. జగన్ ఆటలు ఇకసాగవు.. ఇక్కడ ఉన్నది కూటమి ప్రభుత్వం. దళితుల జోలికి వస్తే తాట తీస్తుందని హెచ్చరించారు. దళి తులపై దాడులు జరిగితే ఆట కట్టిస్తామని హితవుపలికారు.



# ముగిసిన జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారం

- రేపే పులివెందుల, ఒంటిమిట్టలో పోలింగ్
- 1400 మంది పోలీసులతో బందోబస్తు
- స్థానికేతరులు ఉండకూడదని హెచ్చరికలు

కడప/ఒంటిమిట్ట(చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీ టీసీ ఉపఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగింది. ప్రచారం ఆదివారంతో ముగిసింది. మంగళవారం పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికలు జరగనున్నాయి. పులివెందులలో 11, ఒంటిమిట్టలో 11 మంది పోటీలో ఉన్నారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 10,631 మంది ఓటర్లు ఉన్నారు. ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 24, 606 మంది ఓటర్లు ఉన్నారు. బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈనెల 14న ఫలితాలు వెల్లడిస్తారు. జెడ్పీటీసీ ఉపఎన్నికలకు రెండు మండలాల్లో 1400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నారు. పులివెందు లలోనే ఉండి డీఐజీ కోయ ప్రవీణ్ బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. రెండు మండలాలు, జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పా టు చేశారు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడ దని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు.

**ఏర్పాట్లు పూర్తి చేశాం: కలెక్టర్**

ఉపఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేశామని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వెల్లడించారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల పోలింగ్ మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని వివరించారు.

**మంత్రి మండిపల్లి ప్రచారం**


కడప: రాచపల్లి గ్రామంలో ఒంటి మిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచా రంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. టీడీపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో రాజంపేట మహిళా నాయకురాలు కుసుమకుమారి, మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అన్నదాత సుఖీభవ సంబర సభ

పెందుర్తి, (చైతన్యరథం): అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంబర సభ జరిగింది. అలాగే రాంపురం గ్రామంలో భూమి పూజ చేసి రైతు కుటుంబాలకు పంచిబీరలు ఇచ్చి పెందుర్తి నాలుగు రోడ్ల కూడలిలో స్వర్గీయ నందమూరి తారక రామారావుకు పూలమాలవేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం జరిగింది. అనంతరం భారీగా ట్రాక్టర్ల ర్యాలీ పెందుర్తి జంక్షన్ నుండి పెందుర్తి మార్కెట్ యార్డ్ వరకు సుమారు

## వందలాది వాహనాలతో భారీ ర్యాలీ

100 టాక్టర్లు, కార్లు మోటార్ సైకిళ్ళతో భారీ ర్యాలీ ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్ విశాఖ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ శాసనసభ్యుడు గండి బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. పెందుర్తి మార్కెట్ యార్డు వద్ద రైతులతో సభ ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందని రైతులకు చంద్రబాబు నాయుడు ఎప్పుడు అండగా ఉంటారని ఇది మంచి ప్రభుత్వం అని పేదల ప్రభుత్వం అని తెలియజేశారు.





శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండల పరిధిలో విదేశీ పక్షులు విడిది కేంద్రమైన తేలి నీలాపురం గ్రామాన్ని సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

# ఎవరెన్ని కుట్రలు చేసినా నా సంకల్పం ఆగదు

## - మంత్రి నారాయణ స్పష్టీకరణ

నెల్లూరు, (చైతన్యరథం): నిరుపేదరికం నుండి వచ్చానని, పేదల కష్టాలు తెలుసని.. అందుకే తన సొంత నిధుల నుండి నిరుపేదలకు సహాయం అందిస్తున్నానని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. గోమతి నగర్ క్యాంపు కార్యాలయంలో తోపుడు బండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది..చాలా మంది చిరు వ్యాపారులు సంపాదనలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. వారికి అండగా నిలిచేందుకు తన వంతు సాయంగా తోపుడు బండ్లు అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కరోజే 47 మంది పేదలకు తోపుడు బండ్లు అందజేశామని తెలిపారు.. అందులో 41 తోపుడు బండ్లు, ఐదు ఇస్త్రీ బండ్లు, ఒకరికి రిక్షా అందించినట్లు తెలిపారు.. నేను తాటాక గుడిసెలో పుట్టానని కడుపేదరికాన్ని అనుభవించానని అందువల్లే కష్టపడి ఈ స్థాయికి వచ్చానన్నారు. పేదల కష్టాలు తెలుసుకున్నందు వల్లే నా



వంతు సహాయం అందిస్తున్నానని తెలిపారు.. ఎన్నికల ప్రచారంలో వీధి వ్యాపారుల జీవనం శైలి చూశానని.. అద్దెకు బండి తీసుకొని వ్యాపారాలు చేసుకొని ఇబ్బందులు పడ్డారని.. అందుకే అద్దె చెల్లించే అవసరం లేకుండా తోపుడు బండ్లు అందజేశానని మంత్రి తెలిపారు.. నిరుపేద పిల్లల కోసం వీఆర్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామన్నారు.. దానిపైన కూడా కొందరు విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఎవరు ఎన్ని చేసినా నా సంకల్పం ఆగదని మంత్రి తెలిపారు.. వచ్చే విద్యా సంవత్సరానికి 12 హైస్కూల్ను వి ఆర్ సి తరహాలోని సిద్ధం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.. సీఎం మానసపుత్రిక అయినటువంటి పీ 4 కింద పేదలకు చేయూత ఇవ్వాలని నా పిల్లలు కూడా సంకల్పించారని తెలిపారు.. మాది పేదల ప్రభుత్వం అని అన్నారు. భగత్ సింగ్ కాలనీ వాసుల శాశ్వత పట్టాలు పంపిణీ ఓ నిదర్శనమని మంత్రి నారాయణ తెలిపారు.. దశాబ్దలకల నెరవేరడంతో వారి ఆనందానికి అవధులు లేవన్నారు.. నెల్లూరు సిటీని మోడల్ సిటీగా తీర్చి దిద్దుతానని ఇచ్చిన హామీలను ఒక్కోడిగా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు..ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, క్లస్టర్ ఇన్చార్జులు, డివిజన్ ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడలోనూ రాణించాలి

## - ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



లక్కవరపుకోట, (చైతన్యరథం): యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని వాటి ద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని, క్రీడల వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఉల్లాసం కూడా లభిస్తుందని ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి తెలిపారు. ఆదివారం లక్కవరపుకోట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆ క్రీడాకారులందరూ ఘన స్వాగతం పలుకుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే కీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, డైరెక్టర్ పుట్టా శ్రీనివాసరావు,మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రాజేష్ మరియు కూటమి పార్టీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

**అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.10వేల కోట్లు రైతు ఖాతాల్లో జమ, గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి**

బుక్కపట్నం, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆదివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు గూనిపల్లి గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రికి టీడీపీ కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు పేలుస్తూ దప్పు వాయిద్యాలు వాయిస్తూ స్వాగతం పలికారు .భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలతో కలసి గ్రామంలో చైతన్య రథంపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి గూనిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్ ఏలూరి శ్రీరాములు , మండల టీడీపీ కన్వీనర్ మల్లి రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులతో కలిసి ఊరేగింపుగా ప్రాథమిక సహకార సొసైటీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46 లక్షల రైతు కుటుంబాలకు సుమారు 10వేల కోట్లు



రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. దేశంలోనే అత్యధిక పెన్షన్ మంజూరు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో రూ 8700 కోట్లు తల్లి ఖాతాలో నిధులు మంజూరు చేసామని తెలిపారు. మంచి చేసిన కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీ ప్రజలు జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు.టీడీపీకి కష్టపడిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు.పార్టీకి కష్టపడిన కార్యకర్తలకు ప్రభుత్వ పదవుల్లో పట్టం కడతామని తెలిపారు పనిచేయని వారిని పక్కన పెట్టి తీరుతామని హెచ్చరించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం రాత్రనకా పగలనక అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఈ కష్టం వచ్చినా తాను అండగా నిలుస్తూ ఆదుకుంటున్నానని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గుర్తు చేశారు. పల్లె రఘునాథ్ రెడ్డి ప్రాణం ఉన్నంత వరకు పుట్టపర్తి ప్రజల కోసం పనిచేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. అనంతరం గూనిపల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు శ్రీరాములు, మండల కన్వీనర్ మల్లిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, సొసైటీ అధ్యక్షుడు అప్పస్వామి, చెన్నకృష్ణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ దళితులకు క్షమాపణ చెప్పాలి



## అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు డిమాండ్

అమలాపురం, (చైతన్యరథం): దళిత వర్గాల మీద వైసీపీ నాయకులు దారుణమైన దాడులకు పాల్పడుతున్నారని, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు ధ్వజమెత్తారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత జాతిని వైసీపీ నేతలు తీవ్ర అవమానాలకు గురి చేస్తున్నారన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి దళితులకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సింగయ్య అనే దళితుడు జగన్‌ను చూడడానికి వస్తే కాన్వాయ్ ఎక్కించి తొక్కించి చంపేశాడన్నారు. నమ్మిన దళితులను కాన్వాయ్ కింద వేసి తొక్కించడం పైశాచిక మనస్తత్వానికి అద్దంపడుతోందన్నారు. భూమన కరుణాకర రెడ్డి అనుచరులు దినేష్ రెడ్డి, అనిల్ రెడ్డి, మరో వ్యక్తి కలిసి దళిత యువకుడ్ని రూమ్‌లో బంధించి, తీవ్రంగా కొట్టి వీడియోలు తీసి దారుణానికి పాల్పడ్డారని దీనిపై జగన్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం ఆయన నైజానికి నిదర్శనమన్నారు. దళిత జాతికి వెంటనే క్షమాపణ చెప్పాలని దాడులకు పాల్పడిన భూమన అనుచరులను నీ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దళితుల ప్రాణాలన్నా, వారి మనోభావాలన్నా జగన్మోహన్ రెడ్డికి ఏమాత్రం విలువ లేదన్నారు. పాత్రికేయుల సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెచ్చేట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, అధికారి బాబ్జి పాల్గొన్నారు.




## రాయితీలిచ్చిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

### పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, కుడిపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): గీత కులాలకు మద్యం షాపులు, బార్ ల్లో 10 శాతం రిజర్వేషన్లతో పాటు 50 శాతం ఫీజు రాయితీ కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి ఏపీ శెట్టిబలిజ కార్పోరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. రాజమండ్రి దొమ్మేడి వెంకటరెడ్డి విగ్రహం వద్ద భారీ సంఖ్యలో శెట్టిబలిజలు హాజరై వేడుకలు జరుపుకున్నారు. శెట్టిబలిజ కార్పోరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేశారు.



# ప్రత్తిపాడులో టీడీపీ భారీ ర్యాలీ

### అన్నదాత సుఖీభవ అమలు చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు, 150 ట్రాక్టర్లు, ఎడ్ల బండ్లతో నియోజకవర్గమంతా పర్యటన, భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలతో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, (చైతన్యరథం): ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పెదశంకర్లపూడి వరకూ రైతులు నిర్వహించిన "అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ" లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా రైతులకు 20వేల రూపాయలు ఇస్తున్న సందర్భంగా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతులు 150 ట్రాక్టర్లతో చేపట్టిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే సత్య ప్రభ పాల్గొన్నారు. రాచపల్లి, ఒమ్మంగి, పెదశంకర్లపూడి గ్రామాల వద్ద పొలాలలో రైతులతో ఎమ్మెల్యే కొంతసేపు ముచ్చటించారు. ప్రభుత్వ పనితీరు, కూటమి పాలన గురించి వారిని అడుగగా కూటమి పాలన పట్ల వారంతా సంతోషంగా ఉన్నామని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు మేలు చేకూర్చే అన్ని పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాచపల్లి, ఒమ్మంగి, ఉత్తరకంచి, లంపకలోవ గ్రామాల మీదుగా పెదశంకర్లపూడి చేరుకొన్న ఈ ర్యాలీలో రైతులు, ఎన్డీయే కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







చీరాలలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ల ర్యాలీ

# గీత కార్మికుల అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

### బీసీల ఆత్మీయ సమావేశంలో పలువురి నేతల కృతజ్ఞతలు కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్, టీడీపీ అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు

చింతలపూడి, (చైతన్యరథం): చింతలపూడి నియోజకవర్గ కామవరపుకోట మండలం రావికంపాడు గ్రామంలో సర్పంచ్ వేముల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి శాసనసభ్యుడు సొంగ రోషన్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గీత కార్మికుల సహా చేనేత నాయీ బ్రాహ్మణ, మత్స్యకార, అనేక బీసీ కులాలకు పెద్దపీట వేస్తూ వారి రాజకీయ ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మునిపెన్నడూ లేనివిధంగా 47 వేల కోట్ల రూపాయల నిధులను బడ్జెట్లో కేటాయించి బీసీలపై ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేశారన్నారు. ప్రతిపక్షంలో ఉండగా టీడీపీ జనసేన అధినేతలు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలుపరుస్తున్నారని అన్నారు. గీత కులాలకు 10 లక్షల రూపాయలు ప్రమాద బీమా 50 ఏళ్లకే పెన్షన్, ప్రమాదవశాత్తు అంగవైకల్యం సంభవిస్తే వయసుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు దాంతోపాటు మద్యం షాపుల్లో బార్ల లైసెన్స్ లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేటాయింపులు చేయడం ఈ కులాల పట్ల ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఈ ప్రాంతానికి విచ్చేసిన చంద్రబాబు నాయుడు అప్పుడు ఇక్కడ ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు ఫీజులో కూడా ఫీజులో కూడా 50 శాతం రాయితోని ఇవ్వడం అదేవిధంగా ఇప్పుడు విడుదల చేసిన బార్ల లైసెన్స్ లో కూడా 50 శాతం ఫీజు రాయితీతో పాటు 10 శాతం కేటాయింపులు చేయడం గీత కార్మికుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న హితోధికమైన ప్రేమను తెలియజేస్తుందని అన్నారు గతంలో కూడా టాడ్డీ టాపర్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ సామాజికవర్గాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటును అందించారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వ హయాంలో గీత కార్మికులకు ఎప్పుడు పెద్దపేట వేస్తుందని అన్నారు అదేవిధంగా చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం వంటి అనేక కార్యక్రమాలు చేస్తూ బలహీన వర్గాల ఎదుగుదలకు బలమైన కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ బీసీలు అంటే తెలుగుదేశం అని తెలుగుదేశం అంటే బీసీలని తెలుపుతూ బీసీలు ఎల్లప్పుడూ తెలుగుదేశం కోసం పనిచేస్తే తెలుగుదేశం బీసీల ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ఈ వర్గాల కోసం చేపడుతూ ఎన్నడూ లేని విధంగా 47 వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయింపులు చేయటం అనేది శు భపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టబోయిన రామలింగేశ్వర రావు మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి హరి సీనియర్ నాయకులు కోనేరు సుబ్బారావు సాయిలు సత్యనారాయణ పిల్లల శ్రీనివాస్ యాదవ్ బోసా సత్యనారాయణ తూటికుంట దుర్గారావు డోలా విజయ్ జనసేన నాయకులు చాణక్య విజయ్ మారిశెట్టి చిట్టెమ్మ భారతి తూటికుంట రాము కొప్పెర్ల నాగరాజు హనుమంతు కొనకళ్ళ రాజు శ్రీనివాస్ యాదవ్ సత్య యాదవ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గీత కార్మికులను ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు.



# జగన్ బెదిరింపుల్ని ప్రజలే అసహ్యించుకుంటున్నారు

**వైసీపీ చప్పుళ్లకు ఎవరూ భయపడరు : మాజీమంత్రి ప్రత్తిపాటి, మూడోరోజు ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి ప్రత్తిపాటి, ప్రచారానంతరం ఒంటిమిట్ట కోదండరామయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే**



పులివెందుల, (చైతన్యరథం): ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ప్రజలు ఏకపక్షంగా కూటమిఅభ్యర్థుల్నే గెలిపించడానికి సిద్ధమయ్యారనే నిజం వైసీపీకి అర్థమైందని, దాంతో ఎలాగైనా ఎన్నికలు ఆపాలన్న దురుద్దేశంతో ఆ పార్టీనేతలు వారిలో వారే తగవులాడుకుంటూ, ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు మంత్రి ఎన్ఎండీ ఫరూక్, మాజీమంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబుతోకలిసి ప్రత్తిపాటి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ కరపత్రాలు పంచారు. కూటమిప్రభుత్వ ఏడాది సుపరిపాలనను ప్రజలకు తెలియచేస్తూ నేతలు కూటమిఅభ్యర్థి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డి తరుపున ఉధృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయకత్వాన్ని కాపాడుకోవాలన్నదే ప్రజల ఆలోచన అన్నారు. తమకు మంచిచేస్తున్న కూటమిప్రభుత్వం పక్షానే నిలవాలని ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చేశారన్నారు. అరాచకాలు, రౌడీయిజం. దోపిడీలు చేసే పార్టీలు తమకు వద్దని ఖరాకండిగా తేల్చిచెబుతున్నారన్నారన్నారు. మంత్రి ఫరూక్, తాను చేపట్టిన ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు నాయకత్వాన్ని ఎలా కాపాడుకోవాలనే ఆలోచనలోనే ప్రజలు ఉన్నట్టు స్పష్టంగా అర్థమైందని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలే తప్పుపడుతున్నారు. జగన్ మాజీ ముఖ్యమంత్రిలా ఆలోచించడం లేదన్నారు. తాము అధికారంలోకి వస్తే దౌర్జన్యాలు చేస్తాం.. అంతుచూస్తామని బెదిరించడం దేనికి సంకేతమో ఆయనే ఆలోచించుకోవాలని ప్రత్తిపాటి సూచిచారు. జగన్ బెదిరింపు ధోరణిని ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తామని.. మా బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామంటూ సమర్థవంతంగా పనిచేసే అధికారయంత్రాంగాన్ని జగన్ భయపెట్టాలని చూస్తున్నాడన్నారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడేదిలేదన్నారు. గతంలో ఒక్కఛాన్స్ అని నమ్మినందుకు తామెంత నష్టపోయారో ప్రజలకు బాగా అర్థమైందని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. చివరి రోజు ప్రచారం పూర్తయ్యాక మాజీమంత్రి ప్రత్తిపాటి టీడీపీ శ్రేణులతో కలిసి ఒంటిమిట్టలోని ప్రముఖ కోదండరామాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్తిపాటిని ఆలయ మర్యాదలతో స్వాగతించి, కోదండరామ స్వామి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలు అందించారు.





## చేనేతలకు చేయూత నిచ్చిన ఏకైక సీఎం

# చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

గుంటూరు, (చైతన్యరథం): చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేసినందుకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యుడు బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రెడ్డి పాలెంలోని ఆంజనేయ కాలనీలో టీడీపీ నేతలు, చేనేత కుటుంబాలు కార్యకర్తలు భారీ ర్యాలీలో ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులుకు ఘన స్వాగతం పలికారు. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎన్నికల హామీని ప్రతి ఒక్కటీ నెరవేరస్తున్నారన్నారు. రాష్ట్రంలో 97వేలమంది చేనేత కార్మికులు కావాల్సిన వస్తువులు, ఉచిత కరెంట్, మగ్గాలు, నూలు అందిస్తున్నారన్నారు. టెక్స్టైల్స్ ప్రాజెక్ట్ ప్రారంభించి చేనేత జౌళి పరిశ్రమలు ప్రాణం పోశారు. చేనేత ముద్ర కింద లోన్స్, డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడమే కూటమి ప్రభుత్వం ధ్యేయంగా పని చేస్తోందన్నారు. యాభై ఏళ్లకు పెన్షన్, చేనేత కార్మికులకు మొట్టమొదటగా అభివృద్ధి పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే దక్కుతుందన్నారు.

## గీత కార్మికులకు సీఎం చంద్రబాబు చేయూత : వీరంకి

అనంతపురం, ఆగస్టు 10: గీతవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కల్లుగీత కార్మికుల రాత మార్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రన్నదేనని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి కొనియాడారు. ఆదివారం అనంతపురంలో అనంతపురం శాసన సభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆదేశానుసారం రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ సభ్యుడు మేకల గోపాల్ గౌడ్ ఆధర్వ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పాల్గొన్నారు. కల్లుగీత కార్మికలకు 10 శాతం బార్లు కేటాయించటపట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి గీత కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ గీతన్నల సీఎం చంద్రబాబు పెద్దన్నగా నిలిచారన్నారు. గీత కార్మికులకు తోడుగా నిలుస్తున్నారన్నారు. గతంలో బ్రాందీ షాపుల్లో 10 శాతం, ప్రస్తుతం బార్లలో 10 శాతం గీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించటం హర్షదాయకమన్నారు.



# నందిగామలో భారీగా ట్రాక్టర్ ర్యాలీ

నందిగామ, (చైతన్యరథం): కూటమి నేతలతో కలిసి విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా నందిగామలో ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ సాయి అయ్యప్ప దేవాలయం వద్ద ర్యాలీని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లాంచనంగా ప్రారంభించారు. ప్రధాన రహదారులు మీదుగా ట్రాక్టర్ ర్యాలీ రైతన్నల హర్షధ్వానాలతో పండుగ వాతావరణంలో కొనసాగింది. పెద్ద ఎత్తున రైతులు తమ ట్రాక్టర్లతో ర్యాలీలో కదం తొక్కి ఉత్సాహంగా ముందుకు సాగారు. ఈ సందర్భంగా గాంధీ సెంటర్లో సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాతలకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. దీనిలో తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5000, పిఎం కిసాన్ పథకంలో కేంద్ర ప్రభుత్వం రూ. 2000 జమ చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. నందిగామలో గత వైయస్సార్సీపీ పాలనలో గత పాలకులు విగ్రహ రాజకీయాలు చేశారని ఆరోపించారు. ఆనాడు ఏకపక్షంగా జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు విగ్రహాలను తొలగించారని తెలిపారు. కేవలం రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మాత్రమే అందరికి కనిపించేలాగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్ని విగ్రహాలకు సమన్యాయం చేస్తునామని హామీ ఇచ్చామని చెప్పారు. ఈ మేరకు నందిగామలో గాంధీ సెంటర్లో రోడ్డుపై ట్రాఫిక్ అడ్డంగా పెట్టిన రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారని వివరించారు. దీనిలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు,కూటమి నాయకులు, పాల్గొన్నారు.




# గౌడ సామాజికవర్గ సంక్షేమానికి కట్టుబడిన కూటమి ప్రభుత్వం

## సీఎం చంద్రబాబు, డీసీఎం పవన్ కళ్యాణ చిత్రపటాలకు క్షీరాభిషేకం

గుంటూరు, (చైతన్యరథం): జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు బార్ల కేటాయింపులో రాయితీ నిర్ణయం పట్ల కల్లు గీత కులస్తులకు మరో సారి అభివృద్ధికి తోడ్పడ్డారని హర్షం వ్యక్తం చేశారు. చేస్తూ జిల్లా బీసీ నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ గీత కులస్తులకు యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు, కూటమి ప్రభుత్వం జీవో నెం. 13 ద్వారా గీత కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం వాటా కింద 335 మద్యం దుకాణాలను కేటాయించడమే కాక ఇప్పుడు బార్లలో కూడా 10 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయమన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం టీడీపీ ప్రభుత్వం “గీసేవానికే చెట్టు” పథకాన్ని తీసుకువస్తే, వైసీపీ ప్రభుత్వం “దోచుకునే వారిదే పాలసీ”ని అనుసరించిందని విమర్శించారు. గీత కులాల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా వారికి మద్యం షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటూ రాష్ట్రంలోని గౌడ్, యాత, ఈడిగ, గౌడ, గామల్ల, కలాలీ, గౌండ్ల, శ్రీశయన, శెగిడి, శెట్టిబలిజ కులాలకు మద్యం దుకాణాలను (10 శాతం) కేటాయించించారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ రాజశేఖర్ రెడ్డి పట్టణాలకు 55 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని జీవో తీసుకొచ్చారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి జీవో నెం. 693 తీసుకొచ్చి 100 కిలోమీటర్ల దూరంలో కల్లు దుకాణాలు ఉండాలని నిబంధనలు పెట్టారని గుర్తు చేశారు. టీడీపీ హయాంలో గీత కార్మికులకు 50 సంవత్సరాల వయసులోనే పింఛన్ ఇవ్వడం జరిగిందని అన్నారు. రూ. 105 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఎన్టీఆర్ హయాంలో గీత కార్మికుల కోసం 60 ఎకరాల భూమిని కేటాయించి నీరా తాడి పరిశ్రమను స్థాపించేందుకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనలో బాగంగా రాబోయే ఐదేళ్లలో చిన్న పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు సృష్టిస్తామని అన్నారు. బీసీలకు స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు టీడీపీ ప్రభుత్వం కల్పించడం ద్వారా రాజ్యాధికారంలో భాగం కావడం సాధ్యమైందని చెప్పారు. గత వైసీపీ పాలనలో 10 శాతం రిజర్వేషన్ తగ్గించడం వల్ల 18 వేల మంది బీసీలు రాజకీయ పదవులకు దూరం అయ్యారని ఆరోపించారు. విదేశీ విద్య ద్వారా బీసీ విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదుకునే అవకాశం తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిందని అన్నారు.

బీసీల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. 2024-25 బడ్జెట్‌లో బీసీల అభివృద్ధి కోసం రూ. 37,970 కోట్లు కేటాయించారని అన్నారు. రానున్న రోజుల్లో కుట్టు మిషన్లు, పాడి గేదెలు, గొర్రెల పెంపకం, జనరిక్ మెడిసిన్ షాపులు ద్వారా బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించి వారి అభివృద్ధి కోసం కృషి చేస్తామని నారా చంద్రబాబు నాయుడు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి గట్టి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు గోళ్ళ ప్రభాకర్, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ సురేష్, జిల్లా బిసి విభాగం కార్యదర్శి గౌడుగు శంకర్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బిలి రామారావు, జిల్లా మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి పినపాటి వెంకట శివ వకుళాదేవి, రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధి హుస్సేన్, రాష్ట్ర టీ.ఎన్టీయూసీ నాయకులు పుల్లా సుందరాంబాబు, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ చిన్న బాజీ, జిల్లా కార్యదర్శి పాటిబండ్ల బలరాం, నాయుడు మధు, ముప్పాళ్ళ మురళి బీసీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# టైలర్ల సంక్షేమానికి కృషి చేస్తా

మునిసిపల్ మంత్రి నారాయణ హామీ, మంత్రిని సన్మానించిన నెల్లూరు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నేతలు



నెల్లూరు, (చైతన్యరథం): టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరులోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో మంత్రితో నెల్లూరు జిల్లా టైలర్స్ అసోసియేషన్ నేతలు భేటీ అయ్యారు. టైలర్స్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకారం కావాలని నేతలు మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి కమ్యూనిటీ హాల్ కోసం తన వంతు సహకారం కచ్చితంగా అందిస్తానని నారాయణ హామీ ఇచ్చారు. మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల నెల్లూరు జిల్లా టైలర్స్ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రిని శాలువాలతో సన్మానించి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ బాబు, కార్యదర్శి పి యానాదయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మురళీ క్రిష్ణ, సిటీ అధ్యక్షులు గులాం ఖాదర్, జిల్లా ట్రెజరర్ ఎస్ కే బాబు, జిల్లా ఉపాధ్యక్షులు వి శీనయ్య తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు అండగా ఉంటాం

గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

గిద్దలూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని కంబం మండలం తురిమెళ్ల గ్రామానికి చెందిన దివ్యాంగులు షేక్ దస్తగిరి, మామిళ్ళ కోటయ్యకు గిద్దలూరు శాసన సభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి ట్రై సైకిళ్లను పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వికలాంగులు సులభంగా సంచరించేందుకు, స్వయం ఆధారంగా జీవించేందుకు వీలుగా ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది వికలాంగులకు సహాయం అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో రామచంద్రా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎం సహాయనిధి

చెక్కులు పంపిణీ చేసిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 22 మందికి మంజూరైన రూ.18 లక్షల రూపాయల చెక్కులను బాధితులకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అందజేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలోకిరాని చికిత్సలు పొందిన వారితో పాటు ఇతర రాష్ట్రాల్లోని ఆస్పత్రుల్లో వైద్యం పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు.పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉదారంగా సాయం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# గంగమ్మ జాతరకు అంకురార్పణ

రేణిగుంట, (చైతన్యరథం): పట్టణంలో వెలిసిన శ్రీ గంగమ్మ తల్లి జాతర బ్రహ్మోత్సవాలకు ఆదివారం అమ్మవారికి పాలాభిషేకంతో అంకురార్పణ జరిగింది. నడి వీధి గంగమ్మ త్రిశూలం నుంచి ఆలయ ధర్మకర్త,కమిటీ సభ్యులు, ముత్తైదువులు 216 కలశాలతో పాలను తీసుకుని డప్పుల దరువుల మధ్య ఊరేగింపుగా గంగమ్మ గుడి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో అమ్మవారి మూల విరాట్ కు అత్యంత వైభవంగా పాలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి విశేషాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ఆలయ ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు జ్యోతి నారాయణ, వి ఆర్ రావణన్ సదాశివరెడ్డి, ఉమేష్ ముదిరాజ్, ఎంజి రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, సూరి, చినబాబు, రేణు, భాస్కర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

*కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వం చాటుకున్నారు. ఆదివారం తెనాలిలో ఓ కార్యక్రమంలో పాల్గొని తిరిగి రేవేంద్రపాడు మీదుగా వెళ్తుండగా.. రోడ్డుపై తీవ్రంగా గాయపడివున్న ఒక వృద్ధుడు కనిపించటంతో చలించిపోయారు. వెంటనే తన కాన్వాయ్‌ను ఆపించి, ప్రమాద స్థలం వద్దకు వెళ్లారు. గాయాలతో పడి ఉన్న పెద్దాయనను. వెంటనే తన సొంత వాహనంలో ఆసుపత్రికి పంపించారు. వైద్యులతో ఫోన్‌లో మాట్లాడి, పెద్దాయనకి వెంటనే మెరుగైన వైద్యం అందించాలని కోరారు.*





# కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి పుష్కరిణి జీర్ణోద్ధరణకు శ్రీకారం

రూ. 2.10 కోట్ల విరాళం ప్రకటించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి

బిట్రగుంట, (చైతన్యరథం): కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు వెలిసిన కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కోనేరు పునరుద్దరణకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి తమవంతుగా 2.10 కోట్ల విరాళం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఆదివారం కోనేరు శంకుస్థాపన కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. దేవాదాయ నిధులు 1.65 కోట్లతో ఆయన మహా ప్రాకారానికి కూడా శంకుస్థాపన పూర్తి చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు, స్థానిక ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవారిని దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల వేదాశీర్వాదం అందుకున్నారు. పూజల అనంతరం స్వామివారి వేంచేపుగా కోనేరు ప్రాంగణానికి రాగా వేమిరెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సతీమణి జ్యోతితో కలసి ఆలయ మహా ప్రాకారానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం వీపీఆర్ దంపతుల దాతృత్వంలో నిర్మించనున్న కోనేరుకు శంకుస్థాపన చేశారు.



శంకుస్థాపన అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆశీసులతో కోనేరు పునఃనిర్మాణానికి పూనుకోవడం పూర్వజన్మసుకృతమన్నారు. దాదాపు 2.10 కోట్లతో పుష్కరిణి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. స్వామివారు తమకు ఇచ్చిన దాంట్లోనే ఇదంతా చేస్తున్నామన్నారు. స్వామివారి పుష్కరిణి బాధ్యత తమకు దక్కడం అదృష్టమన్నారు. 800 ఏళ్ల చరిత్ర ఉన్న స్వామివారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. కోనేరు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్వామివారి ఆశీసులతో రాష్ట్రం, జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి సాధించాలని కోరారు. వచ్చే ఏడాది బ్రహ్మోత్సవాలకు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ప్రసన్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవాలని పలుమార్లు అనుకున్నానని, కానీ కుదరలేదన్నారు. ఇప్పుడు కోనేరు శంకుస్థాపన సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శంఖు చక్రాలు తిరగేసి ఉండటం స్వామివారి ప్రత్యేకత అని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి 15 కోట్ల నిధులు సాధించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. అలాగే టిటిడి తరపున వేద పాఠశాల ఏర్పాటుపై చర్చిస్తామని ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. అడిగిన వెంటనే కాదనకుండా కోనేరు నిర్మాణానికి అంగీకరించిన వేమిరెడ్డి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో దాదాపు 15 కోట్ల నిధులతో ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. పాత కాలంలో బ్రిటిషర్లు స్వామివారి శక్తిని తగ్గించేందుకు తూర్పు దిశగా కాకుండా ఉత్తర దిశగా మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. అందుకే ఆ తప్పులను సరిదిద్దేందుకు ఇప్పుడు తూర్పు దిశగా మెట్లు, ప్రధాన ద్వారాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దాతల సహకారంతో స్వామివారి ఆలయాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టీటీడీ ఆధ్వర్యంలో ఇక్కడ వేద పాఠశాల ఏర్పాటు చేయాలని టీటీడీ బోర్డు మెంబర్ ప్రశాంతిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కావలి ఏఎంసీ చైర్పర్సన్ పోతుగంటి అలేఖ్య, ఆలయ ఈవో, ఇతర అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దగ్గుపాటి నేత్రదానం

**పుట్టినరోజున నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే, ఈ పదవి సీఎం చంద్రబాబు పెట్టిన భిక్ష, అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు, ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలతో అభిమానం చాటుకున్న కార్యకర్తలు**



అనంతపురం, (చైతన్యరథం): అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం తన నేత్రాలను దానం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇవాళ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దగ్గుపాటి నివాసంలో ఉదయం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ వరదాంజినేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె ఆశ్రిత రోగులకు వారు బంధువులకు, అన్నదానం, పాలు బ్రెడ్డు పంపిణీ చేశారు. నారాయణపురంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో వస్త్ర దానం, స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కొంతమంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు అంతా మంచి జరగాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కోర్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు పళ్ళతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించారు. భారీ కేక్ ను కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారుమ్రోగించారు. పార్టీ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ తో పాటు ఆలంబన జనార్ధన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. ముందుగా తన నేత్రాలను దానం చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ఫూర్తిగా నిలిచారు. ఎమ్మెల్యే తోపాటు వారి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితలు నేత్రదానం అందించారు. మనం చనిపోయిన తర్వాత మనకు వెలుగునిచ్చే విధంగా దేవుడు మంచి అవకాశం ఇచ్చారని..ప్రతి ఒక్కరూ నేత్రాలను దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తనకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. తనకున్న ఈ స్థాయికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన అనంతపురం ప్రజలకు శక్తి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. నాలుగేళ్లలో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరాచకాల వైసీపీ ఇక కనుమరుగే

## మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి జోస్యం

పులివెందుల, (చైతన్యరథం): రాష్ట్రంలో ఇక వైయస్సార్ పార్టీ డైనోసారే అని, దౌర్జన్యాలకు అరాచకాలకు పేరు పెట్టిందే వైయస్ కుటుంబందే అని, ఉప ఎన్నికలను బహిష్కరించేందుకు చేసేందుకే వైకాపా సాకులు వెతుకుతోందని, జగన్ నోట నో నిజం అదే జగనిజమని, స్వతంత్ర అభ్యర్థి భరత్ నామినేషన్ రద్దు చేయడానికి వైకాపా విశ్వ ప్రయత్నాలు చేస్తోందని జమ్మలమడుగు బీజేపీ శాసన మండల సభ్యులు ప్రభుత్వ విప్ ఆదినారాయణ రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో జగన్ 10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని నిండా ముంచారని చంద్రబాబు నాయుడు మళ్లీ రాష్ట్రాన్ని ఆదాయపు రాష్ట్రంగా మారుస్తున్నారని అన్నారు. గతంలో పులివెందులలో జరిగిన ఎన్నికల్లో నామినేషన్ వేసే పరిస్థితి లేదని దౌర్జన్యాలు చేస్తూ అరాచకాలు చేసి ప్రత్యర్థి లేకుండా ఏకగ్రీవం చేసుకున్నారని రౌడీయిజం దౌర్జన్యం అది వైకాపాకే ఉందన్నారు, టీడీపీకి కేవలం అభివృద్ధి ఒక్కటే మంత్రంగా ముందుకు సాగుతుందన్నారు. అలాంటి అరాచకాలకు పాల్పడే వైకాపా నాయకులు ఎంపీ అవినాష్ రెడ్డికి కూటమినేతలను విమర్శించే హక్కు లేదన్నారు. వైసీపీ తప్పులు చేసే నిందలు టీడీపీ పైన వేసే ఆలోచన చేస్తుందన్నారు. ఈ ప్రాంతంలో పాడా పేరుతో దడా...బెడ సొమ్మునంతటిని జేబులో నింపుకోవడానికి సరిపోయిందని చీనీలో, అరటిలో చివరకు చికెన్‌లో కూడా కమిషన్లు తీసుకుంటూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ప్రాంతంలో చిన్న సమస్యను పరిష్కరించలేక ఎర్రబల్లి చెరువుకు సాగునీరు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేశారు. అదే మా దృష్టికి వచ్చిన వెంటనే 48 గంటల్లోనే పూర్తి చేశామన్నా రు. గెలిచినా ఓడిన మాకు ప్రచారంలో ప్రజలు తెలిపిన సమస్యలన్నింటినీ నూరు రోజుల్లోగా పూర్తి చేస్తామన్నారు. ప్రజలు కూడా వైసీపీ దగ్గర నోట్లు గుంజి టీడీపీకి ఓటేయ్యాలని పిలుపునిచ్చారు. ఎన్నికలను ఏదో ఒక సాకు చూపి బాయ్‌కాట్ చేయడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన భరత్ రెడ్డి నామినేషన్ రద్దు చేయాలని ఎలక్షన్ కమిషన్‌కు, అదేవిధంగా కోర్టులో లంచ్ మోషన్‌లో కూడా పంపడం జరిగిందని సోమవారం కూడా కోర్టులో రద్దు చేయడానికి వైసీపీ విశ్వ ప్రయత్నాలు చేస్తుందన్నారు. దొంగ పింఛన్లు ఇచ్చి వారికి వచ్చే ఏడాది సొమ్మును జేబులో వేసుకుంటున్నారన్నారు. ఆర్ తుమ్మలపల్లిలో స్మశానానికి ఎన్నో ఏళ్లుగా అక్కడ ఉన్న ఎంపీటీసీ ఎంపీ అవినాష్ రెడ్డికి అర్జీ పెట్టుకున్నా ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం ఆర్ తుమ్మలపల్లి లో స్మశాన వాటికన్ ఏర్పాటు చేస్తామన్నారు. మాది మాటల ప్రభుత్వం అన్నారు. దౌర్జన్యాలు అరాచకాలు చేసే ప్రభుత్వం కాదని కేవలం అభివృద్ధి చేసి అభివృద్ధి మంత్రంతో ముందుకెళ్తామన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని మేము రిగ్గింగ్ చేసుకోలేకపోయామని టీడీపీపై వైసీపీ నేతలు రకరకాల ఆరోపణలు చేస్తున్నారన్నారు. 2021లో పులివెందులలో నామినేషన్ వేసే పరిస్థితి లేదనీ 2024 లో తెదేపా ఓటు బ్యాంకును 20 శాతానికి తెచ్చామని ప్రస్తుతం 52 శాతానికి తీసుకెళ్తామని 2029 నాటికి డిపాజిట్ లేకుండా చేస్తామన్నారు. సతీష్ రెడ్డికి కూటమి పార్టీలతో ప్రాణాపాయం లేదని కేవలం వైఎస్ కుటుంబంతోనే ఉందన్నారు. వారి ప్రయోజనాల కోసం సొంత చిన్నాన్న చంపుకున్నారని తల్లి సోదరిని బయటకు వేశారని సతీష్ రెడ్డి జాగ్రత్త మా నుండి కాదు నువ్వు నమ్ముతున్న వైకాపా నుంచే ప్రాణాపాయమని గుర్తుపెట్టుకోవాలన్నారు. రాష్ట్రం అభివృద్ధివైపు అడుగులు వేస్తోందని పులివెందుల ఒంటిమిట్ట రెండు స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేస్తుందని సూపర్ సిక్స్ పథకాలే విజయ్ తీరాలకు చేరుస్తాయన్నారు. ప్రజలంతా ఆలోచించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మంత్రి సవిత, భాజపా నాయకులు శశిభూషణ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రి సవిత

పులివెందుల, (చైతన్యరథం): మండలంలోని రాయవారిపల్లి గ్రామంలో జడ్పీటీసీ ఉప ఎన్నిక ప్రచారంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి తరపున పోటీ చేస్తున్న మారెడ్డి లతారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నారాయణపురంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు

## చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మి

అనంతపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నారాయణపురం పంచాయతీలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణి శ్రీలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నారాయణపురం లోని తపోవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మికి టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా మహిళల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. నారాయణపురం పంచాయతీలోని దాదాపు 600 మంది మహిళలకు ఈ చీరలను ఎమ్మెల్యే సతీమణి శ్రీలక్ష్మి అందజేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా దగ్గుపాటి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామలక్ష్మి, రఘు, ఓబులపతి, శారదా, వెంకట్రాముడు, వడ్డే హరి, మంద రమేష్, ఈశ్వరయ్య, భాగ్యరాజ్, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మారెడ్డి లతా రెడ్డిని గెలిపించండి

## శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

పులివెందుల, (చైతన్యరథం): పులివెందుల మండలంలోని అచ్చవెల్లి ఎస్సీ కాలనిలో పులివెందుల కూటమి జడ్పీటిసి అభ్యర్థి మారెడ్డి లతా రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన శింగణమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , మారెడ్డి రాంరెడ్డి, మారెడ్డి జయ భరత్ రెడ్డి, డోన్ టీడీపీ ఇంచార్జ్ సుబ్బారెడ్డి, ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు చంద్రబాబు నాయుడు కి ఈ పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల బహుమతి ఇవ్వాలని పిలుపునివ్వడం జరిగింది కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో న్యాయం చేస్తుందని ప్రాంతాలకు అతీతంగా మా ప్రభుత్వం ముందుకు వస్తున్నాయి కావున ఇప్పుడు జరుగుతున్న ఉప ఎన్నికలలో మా రెడ్డి లతా రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్ల కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## మూడు వందే భారత్ రైళ్ల ప్రారంభం

ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వే స్టేషన్‌లో మూడు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ రైళ్లలో బెంగళూరు నుంచి బెలగావి, అమృ త్‌సర్ నుంచి శ్రీమాతా వైష్ణోదేవి కత్రా, నాగపూర్ (అజ్నీ) నుంచి పుణె ఉన్నాయి. ఈ రైళ్లు ప్రయాణికులకు సులభ మైన, సురక్షిత మైన వేగవంతమైన ప్రయాణం అందించే లక్ష్యంతో వాటిని ప్రారం భించారు. బెంగళూరు - బెళగావి రైలు కర్ణాటకలోని రెండు ముఖ్యమైన నగరాలను కనెక్ట్ చేస్తుంది. అమృత్‌సర్ - శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా రైలు ఆధ్యాత్మిక యాత్రలకు హెల్ప్‌ఫుల్‌గా ఉంటుంది. నాగ్‌పూర్ (అజ్నీ) - పూణే రైలు మహారాష్ట్రలో ప్రయాణికులకు వేగాన్ని, సౌకర్యాన్ని అందిస్తుంది.

### చురచంద్‌పూర్‌లో

## 3.4 తీవ్రతతో భూకంపం




ఇంఫాల్ (మణిపూర్): మణిపూర్‌లోని చురచంద్‌పూర్‌లో ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం 3.4 తీవ్రతతో భూకంపం సంభ విించిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. తన సోషల్ మీడియా ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు వివరాలు పోస్ట్ చేసింది. భారత ప్రామాణిక సమయం 14:16:20 గంటల కు 12 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించిందని ఎన్‌సీఎస్ తెలిపింది. అయితే, భూకంప నష్టం ప్రభావిత ప్రాంతా లకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## పారా అథ్లెట్ ప్రాణం తీసిన వీధికుక్క



దేశంలో కుక్క కాటు కేసులు రోజు రోజుకు పెరుగుతూ పోతున్నాయి. తాజాగా ఒడిశాలో ఓ విషాదకరమైన సంఘటన చోటుచేసుకుంది. ఓ వీధికుక్క ఇద్దరి ప్రాణాలు బలి తీసుకుంది. వారిలో జాతీయ స్థాయిలో సత్తా చాటిన పారా అథ్లెట్ కూడా ఉండటం గమనార్హం. జూలై 23వ తేదీన బొలన్‌గిర్‌కు చెందిన నేషనల్ లెవెల్ పారా అథ్లెట్ జోగేంద్ర ఛత్రియా రోడ్డుపై నడు చుకుంటూ వెళుతూ ఉన్నాడు. అదే రోడ్డుపై కొంతమంది పిల్ల లు స్కూలుకు వెళుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓ వీధికుక్క వారిపై దాడి చేసింది. దాదాపు 6 మందిని విచక్షణ రహితంగా కరిచేసింది. కుక్క దాడిలో గాయపడ్డ వారిని స్థానికులు బోలన్ గిర్ జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో బుర్లాలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆరు మందిలో నలుగురు కోలుకున్నారు. జోగేంద్ర ఛత్రియాతో పాటు 48 ఏళ్ల హృషికేష్ రానా శనివారం చనిపోయాడు. కుక్కకాటు కారణంగా ఇద్దరు మరణించటంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కాగా, కేంద్రం లెక్కల ప్రకారం... గత సంవత్సరం దేశవ్యాప్తం గా 37 లక్షల కుక్క కాటు కేసులు నమోదు అయ్యాయి. 54 మంది రేబీస్ వ్యాధి కారణంగా మరణించారు. ఈ సంవత్సరం బీహార్‌కు చెందిన జాతీయ స్థాయి కబడ్డీ ప్లేయర్‌కు చిన్న కుక్క పిల్ల కరిచి రేబీస్ వ్యాధి సోకింది. ఆ వ్యాధి కారణంగా అతడు చనిపోయాడు.

### ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక..

# మన మేక్ ఇన్ ఇండియా

- ప్రపంచం సరికొత్త భారత్‌ను చూసింది
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యలు
- బెంగళూరు మెట్రో 3 ఫేజ్‌కు శంకుస్థాపన



బెంగళూరు: పాకిస్థాన్‌ను మట్టికరిపించిన 'ఆపరేషన్ సిందూర్ విజయం వెనుక 'మేక్ ఇన్ ఇండియా', మన సాంకేతికత దాగి ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిం దూర్ సమయంలో సరికొత్త భారతన్ను ప్రపంచం మొదటిసారి చూసిందన్నా రు. రూ.15,610 కోట్ల వ్యయంతో బెంగళూరులో మెట్రో మూడో ఫేజ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.

నవ భారతానికి చిహ్నంగా బెం గళూరు ఎదుగుతోందన్నారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం తొలిసారి సరికొత్త భారత్ చూసింది. మన బలగాలు పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని.. కొన్ని గంటల్లోనే ఆ దేశాన్ని మోకరిల్లేలా చేశాయి. ఈ విజయానికి మన టెక్నాలజీ, రక్షణా రంగంలో 'మేక్ ఇన్ ఇండియా' శక్తి దోహదపడ్డాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. 2014కు ముందు కేవలం ఐదు నగరాలకే పరిమితమైన మెట్రో సేవలు.. నేడు 24 నగరాలకు విస్తరించాయన్నారు.

## భారత్ వృద్ధిని అంగీకరించలేకపోతున్నారు

### సూపర్ పవర్‌గా మారకుండా ఆపలేరు
### ట్రంప్‌పై రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్యలు

భోపాల్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మీద భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ వృద్ధిని ట్రంప్ అంగీ కరించలేకపోతున్నారనిఎద్దేవా చేశారు. ఇవాళ మధ్యప్రదేశ్ లోని భోపాల్‌లో ఒక కార్యక్రమానికి హాజరైన రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ పై ట్రంప్ విధించిన అధిక సుంకాలను మంత్రి తీవ్రంగా విమర్శించారు. ప్రపంచ శక్తులు భారతదేశ వేగవంతమైన వృద్ధిని చూసి అసూయ పడుతున్నాయని పేర్కొన్నారు. ట్రంప్ మీద సూటి గా చేసిన విమర్శలలో రాజ్‌నాథ్‌సింగ్.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు 'సబ్కే బాస్'(అందరికీ మేమే బాస్) అనే పదప్రయోగం చేశారు. అంద రికీ మేమే బాస్ అనుకునే వాళ్లకి భారత వృద్ధి నచ్చలేదన్నారు.తన సందేశాన్ని అత్యంత దృఢంగా, పూర్తి స్పష్టంగా చెప్పేశారు రాజ్‌నాథ్ సింగ్. భారతదేశం సూపర్ పవర్‌గా మారకుండా ఎవరూ ఆపలేరని తేల్చి చెప్పారు. 'కొంతమంది భారత దేశం పురోగతిని అంగీకరించలేకపోతున్నారు.



వారు దానిని పాజిటివ్‌గా తీసుకోవ డం లేదు. భారతదేశం ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోం ది? అని మదనపడుతున్నారు. ' మేడ్-ఇన్-ఇండియా ఉత్పత్తుల ను ఇతర దేశాలకు ఎగుమతి చేసినప్పుడు వాటిని మరింత ఖరీదైనదిగా చేయడానికి ఇప్పుడు ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఆయన అన్నారు. భారతదేశంలో తయారు చేసిన ఉత్పత్తుల ను ఖరీదైనవిగా చేయడం ద్వారా, ఇతర దేశాలు వాటిని దూరం చేసే ప్రయత్నంగా అమెరికా ట్రేడ్ టారిఫ్స్‌ను అభివర్ణించారు. కానీ భారతదేశం అభివృద్ధి చెందుతున్న వేగం చూస్తే, ఏ ప్రపంచ శక్తి కూడా మనం సూపర్ పవర్‌గా మారకుండా ఆపలేవు అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అమెరికా, భారతదేశంపై 50% సుంకాలు, జరిమానాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ చర్యను భారత ప్రభుత్వం 'అన్యాయం.. అసమంజసం' అని వ్యాఖ్యానించింది. రాజ్‌నాథ్ ఆదివారం ఉదయం మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లాలో ఉమారియా గ్రామంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ 'బ్రహ్మ' రైల్ హబ్ ఫర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆపరేషన్ సిందూర్, 'ఆత్మనిర్భర్' లేదా స్వావ లంబనగా మారడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కూడా మంత్రి ప్రస్తావించారు.

## కర్ణాటక ఓటర్ల మోసం ఆరోపణలు..

### రాహుల్‌గాంధీకి ఈసీ నోటీసులు




ఎన్నికల సంఘం వర్సెస్ రాహుల్ గాంధీ వ్యవహారం ముదిరిపాకాన పడుతోంది. కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి నోటీసు జారీ చేశారు. కర్ణాటకలో గత ఏడాది (2024) లోక్‌సభ ఎన్నికల్లో ఒక ఓటరు రెండుసార్లు ఓటు వేశారంటూ రాహుల్ గాంధీ చేసిన ఆరోపణ లకు సంబంధించి ఈసీ ఈ నోటీసు జారీ చేశారు. ఆరోపణకు మద్దతుగా సంబంధిత పత్రాలు, ఆధారాలను సమర్పించాలని రాహుల్‌ను ఈసీ తన నోటీసులో కోరింది. సదరు లేఖలో ఈసీ.. రాహుల్ గాంధీ ఇటీవల విలేకరుల సమావేశాన్ని ప్రస్తావించారు. ఆ ప్రెస్ మీట్ లో రాహుల్ తన ప్రజెంటేషన్‌లోని కొన్ని పత్రాలు ఈసీ డేటా' అని పేర్కొన్నారు. ఓటరు శకున్ రాణి 'పోలింగ్ అధికారి ఇచ్చిన రికార్డుల ఆధారంగా' రెండుసార్లు ఓటు వేశారని రాహుల్ ఆరోపించారు. ఒక ఓటర్ ఐడీని రెండుసార్లు ఓటు వేయడానికి ఉపయోగించారు.. టిక్ మార్కులను పోలింగ్ బూత్ అధికారి పెట్టారు. అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అయితే, ఒక విచారణలో శకున్ రాణి తాను ఒక్కసారి మాత్రమే ఓటు వేశానని చెప్పిందని ఎన్నికల సంఘం పేర్కొంది. రాహుల్ గాంధీ చూపించి న టిక్ మార్క్ ఉన్న పత్రాన్ని పోలింగ్ అధికారి జారీ చేయలేదని, ఇది రాహుల్ వాదనకు విరుద్ధంగా ఉందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఈసీ తెలిపింది. అందుకే 'దయచేసి సంబంధిత పత్రాల ను అందించమని మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం. దాని ఆధారంగా శకున్ రాణి లేదా మరెవరైనా రెండుసార్లు ఓటు వేశారా లేదా అనే దానిపై వివరణాత్మక విచారణ నిర్వహిస్తాము' అని ఈసీ తన లేఖలో రాహుల్ గాంధీని కోరింది. రాహుల్ గాంధీ ఈ నోటీసుకు స్పందిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను గౌరవిస్తుందని.. అవసరమైన పత్రాలను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

### ప్రయాణికురాలికి

## పాడైపోయిన సీట్

### ఇండిగోకు రూ.1.5 లక్షల జరిమానా

ఓ మహిళా ప్రయాణికురాలికి అపరిశుభ్రమైన, తడిసిన సీటును కేటాయించినందుకు ఇండిగో విమానయాన సంస్థ భారీ జరిమానా చెల్లించాల్సి వస్తోంది. ఎయిర్‌లైన్స్ సేవా లోపం కారణంగా రూ.1.5లక్షలు చెల్లించాలని ఢిల్లీ వినియోగ దారుల ఫోరం ఆదేశించింది. పింకీ అనే మహిళ ఈ ఏడాది జనవరి రెండో తేదీన బాకు నుంచి న్యూఢిల్లీకి ఇండిగో విమానంలో ప్రయాణించారు. ఆ సమయంలో ఆమెకు ఇండిగో విమానంలో బాగా తడిసిపోయిన, మరికిగా ఉన్న సీటును కేటాయించారు. ఆ సీట్ మార్చమని అడిగిన తర్వాత కూడా సిబ్బంది నుంచి స్పందన లేదు. దీంతో ఆ సీటులోనే పింకీ ప్రయాణించారు. అనంతరం తనకు కలిగిన అసౌకర్యం గురించి ఢిల్లీ వినియోగ దారుల ఫోరంకు ఫిర్యాదు చేశారు. అయితే ఇండిగో ఎయి ర్‌లైన్స్ మరో వాదనను వినిపించింది. సీటు విషయంలో పింకీ ఎదుర్కొంటున్న సమస్యను గుర్తించి ఆమెకు వేరే సీటు కేటాయిం చామని, ఆమె ఇష్టపూర్వకంగానే న్యూఢిల్లీకి తన ప్రయాణాన్ని పూర్తి చేశారని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఇరు పక్షాల వాదనలు విన్న వినియోగదారుల ఫోరం, అందుబాటులో ఉన్న సాక్ష్యాలను పరిశీలించి తుది తీర్పు వెల్లడిం చింది. ఇండిగో విమానయాన సంస్థలో సర్వీస్ లోపం ఉందని విచారణలో తేలింది. దీంతో ప్రయాణికురాలు ఎదుర్కొన్న అసౌకర్యం,మానసిక వేదనకు సంబంధించి ఆమెకు పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ప్రయాణికురాలికి రూ.1.5 లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చింది.

# రష్యా, ఉక్రెయిన్ భూభాగాలపై చర్చ



- ట్రంప్ వ్యాఖ్యలపై జెలెన్‌స్కీ స్పందన
- తమ భూభాగాలు వదులుకోమని స్పష్టం

వాషింగ్టన్: రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఓ కొలిక్కి వచ్చే పరిస్థితులు నెలకొంటు న్నాయి. ఈ అంశానికి సంబంధించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ నెల 15వ తేదీన భేటీకానున్నారు. ట్రంప్ తనసొంత సోషల్‌మీడియా వేదిక 'ట్రుత్' లో ఈ వివరాలు వెల్లడించారు. అయితే 'ట్రూత్'లో పోస్టు పెట్టడానికి ముందు అమెరికా అధ్యక్ష నివాసం వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. రష్యా, ఉక్రెయిన్ అధ్యక్షులు పుతిన్, జెలె న్‌స్కీ ఇద్దరూ శాంతిని కోరుకుంటున్నారని చెప్పారు. "శాంతి ఒప్పందమంటే.. ఇరు దేశాల మధ్య భూభాగా ల మార్పిడి ఉంటుంది. ఇరుదేశాలకూ ప్రయోజనం కలిగించేలా.. కొన్ని ప్రాంతాలను తిరిగి ఇవ్వడం, మరి కొన్నింటిని వదులు కోవడం జరగవచ్చు. ఇదంతా సులు వేమీకాదు" అని ట్రంప్ పేర్కొన్నారు. శాంతి ఒప్పందం దిశగా ఇదే చివరి అవకాశమా? అని మీడియా ప్రస్తావించగా "చివరి అవకాశం అనే పదాలను వాడ టం నాకు ఇష్టం ఉండదు. ఎప్పుడైనా తుపాకులు పేలడం మొదలైతే.. వాటిని ఆపడం చాలా కష్టం" అని వ్యాఖ్యానించారు.

**భూభాగాలను వదులుకోం**

ఉక్రెయిన్, రష్యా శాంతి ఒప్పందంలో భాగంగా భూభాగాలను వదులుకోవాల్సి రావొచ్చన్న ట్రంప్ వ్యాఖ్యలపై ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్ స్కీ మండిపడ్డారు. ఉక్రెయి న్‌కు భాగస్వామ్యం లేకుండా ట్రం ప్, పుతిన్‌ల మధ్య జరిగే చర్చలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని.. వారు ఏదైనా డీల్ కుదుర్చుకుంటే అది 'విఫల పరిష్కా రమే'నని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన టెలిగ్రా మ్‌లో పోస్టు పెట్టారు. మా భాగస్వామ్యం లేకుండా ఎలాంటి ఫలితం ఉండదు. మేం అసలైన శాంతిని కోరుకుంటున్నాం. మా భూభాగాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ వదులుకునే ప్రసక్తే లేదు" అని జెలెన్ స్కీ ఆ పోస్టులో స్పష్టం చేశారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ మైండ్ గేమ్

**మీ వాడు బాగానే ఫైట్ చేశాడు**

**ట్రంప్ ప్రత్యేక దూత ముందు స్పందన**



అమెరికా.. పశ్చిమ దేశాల నేతలు, ప్రతినిధులకు రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ భేటీ అయ్యేటప్పుడు ఏదో లోపల గుబులుగానే ఉంటుంది. ఎందుకంటే మాస్కో అధినేత ఎప్పుడూ తనదైన శైలిలో మైండ్ గేమ్స్ వారిని దిగ్భ్రాంతికి చేస్తుంటారనే పేరుంది. ఈ సారి వంతు ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్‌ది. ఇటీవల ట్రంప్ తరఫున రాయబారానికి వచ్చిన ఆయనకు పుతిన్ ఇచ్చిన గిఫ్ట్ చూసి ఎలా స్పందిం చాలో అర్థం కాలేదు. అమెరికా దూత స్టీవ్ విట్కాఫ్ ఇటీవల పుతిన్‌కు ట్రంప్ సందేశం చేరవేసేందుకు క్రెమ్లిన్‌కు వెళ్లారు.ఈసందర్భంగా తళతళలాడుతున్న 'ఆర్డర్ ఆఫ్ లెనిన్'పతకాన్ని తీసుకొచ్చి రష్యా అధినేత వాషింగ్టన్ దూతకు ఇచ్చారు. దానిని సీఐఏ డిప్యూటీ డైరెక్టర్ జూలియన్ గల్లినాకు అందజేయాలని సూచిం చారు. రష్యా తరఫున సదరు అధికారిణి 21 ఏళ్ల కుమారుడు మైఖేల్ గ్లోస్ ఉక్రెయిన్‌తో పోరాడి మర ణించాడని..అతడిసాహసానికి గౌరవంగా ఈ పతకం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జూలియన్ సీఐఏ డిజిటల్ ఇన్నోవేషన్ విభాగంలో పనిచేస్తున్నారు. పుతిన్ అవార్డ్ ఇచ్చిన సమయం సందర్భాన్ని చూస్తే కచ్చితంగా ఇది ఆయన మైండ్‌గేమ్ అని నిపుణులు చెబుతున్నారు. అమెరికా సీఐఏ ఉన్నతాధికారిణి కుమారుడే రష్యా పక్షాన పోరాడాడు అనే ప్రశ్నలు లేవనెత్తడానికే ఇలా చేసినట్లు అనుమానిస్తున్నారు. అమెరికా ప్రతినిధి ఈ అవా ర్డును తీసుకొన్నారా.. లేదా అనే విషయంపై మాత్రం స్పష్టతలేదు. అటు శ్వేత సౌధం, సీఐఏ, ఇటు విట్కాఫ్ ఈ కథనాలపై నోరు మెదపలేదు. రష్యా వైపు నుంచి కూడా స్పందనలేదు. ఇక యుద్ధ రంగంలో మరణిం చినట్లు చెబుతున్న గ్లోస్ సోషల్ మీడియాలో రష్యాకు మద్దతుగా పోస్టులు పెట్టాడు. మాస్కోలో దిగిన చిత్రా లు కూడా ఉన్నాయి. గతేడాది ఏప్రిల్ 4వ తేదీన తూర్పు ఐరోపాలో అతడు మరణించినట్లు చెబుతు న్నారు.అతడి మృతదేహం అమెరికా చేరుకొన్న వేళ.. 2025 ఏప్రిల్లో సీఐఏ ఓ ప్రకటన విడుదల చేసింది. గ్రోస్ మరణం జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కాదని.. అతడు చాలా మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నాడని పేర్కొంది. తమ అధికారిణి జూలియన్ కుటుంబం తీవ్ర విషాదాన్ని చవి చూశారని పేర్కొంది. మైఖేల్ గ్లోస్ తండ్రి లారీ గ్లోస్ మీడియాతో మాట్లాడుతూ తమ కుమారుడు రష్యా సైన్యంలో చేరాడని, ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొన్నా డని తమకు తెలియదన్నారు.




## కొవిడ్ వ్యాక్సిన్ ప్రభావంతోనే కాల్పులు జరిపా

**జార్జియా షూటర్ వింత వివరణ**

అమెరికాలోని జార్జియాలో ఉన్న 'యుఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' ప్రధాన కార్యాల యంపై అనేక రౌండ్లు కాల్పులు జరిపిన కిరాతకుడు ఇప్పుడు వింత వాదన చేస్తున్నాడు. తన మానసిక స్థితి ఇలా అవ్వడానికి కొవిడ్-19 వ్యాక్సిన్ కారణమంటూ కొత్త పల్లవి అందుకున్నాడు. సదరు షూటర్, కొవిడ్-19 వ్యాక్సిన్ తనను తీవ్ర నిరాశకు, ఆత్మహత్యకు ఉసి గొల్పిం దని చెబుతున్నాడని స్థానిక అసోసియేటెడ్ ప్రెస్‌కు ఒక లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి తెలిపారు. ఇలా ఉండగా 30 ఏళ్ల పాట్రిక్ జోసెఫ్ వైట్ అనే షూటర్ తుపాకులు చేత పట్టి శుక్రవారం సాయంత్రం అట్లాంటాలోని సీడీసీ ప్రధాన కార్యాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించా డు. గార్డులు అతన్ని ఆపి వేసే ప్రయత్నం చేశారు. దీంతో అతను ఎదురుగా ఉన్న ఒక ఫార్మసీలోకి ప్రవేశించి చాలా రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో అట్లాంటాలోని డిసీజ్ కంట్రోల్ కార్యాలయంలో ఉన్న ఒక పోలీస్ అధికారి ఈ కాల్పుల్లో చనిపోగా పలువురికి తీవ్రగాయాలయ్యాయి. కాగా కాల్పులకు తెగబడ్డ వ్యక్తి పేరు పాట్రిక్ జోసెఫ్ వైట్. కెన్నెసా నివాసి. జార్జియా బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఈ వ్యక్తిని గుర్తించింది. అతన్ని అదుపులోకి తీసుకుని దర్యా ప్తు చేపట్టింది. తన చర్యలకు కొవిడ్-19 వ్యాక్సిన్‌తో సం బంధం ఉందని దుండగుడు ఆరోపిస్తున్నప్పటికీ ఈ వాదనలపై అధికారిక ధ్రువీకరణ లేదు. ఇంకా ఈ ఘటన వెనుకున్న కచ్చితమైన ఉద్దేశాలు ఇంకా తెలియరాలేదు.

## రష్యా ఉప ప్రధానితో డొభాల్ భేటీ

మాస్కో: రష్యా పర్యటనలో ఉన్న జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ ఆ దేశ అధినాయకత్వంతో వరుస సమావేశాలు జరుపుతున్నారు. తాజాగా రష్యా డిప్యూటీ ప్రధాని డెనిస్ మంటు రోవ్‌తో సమావేశమయ్యారు. మాస్కోలో జరిగిన ఈ సమావేశం లో ద్వైపాక్షిక సైనిక-సాంకేతిక అంశాల్లో సహకారం, వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల అమలుపై చర్చించారు. పౌర విమా నాల తయారీ, ఖనిజాలు, రసాయన పరిశ్రమలపై చర్చించినట్లు భారత్‌లోని రష్యా ఎంబసీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అంతకు ముందు డొభాల్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. భారత్‌లో పర్యటించాలన్న ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించా రని డొభాల్ తెలిపారు.

## అమెరికా ప్రజలపై ట్రంప్ సుంకాల ప్రభావం

**వాల్‌మార్ట్‌లో భారీగా పెరిగిన ధరలు**



డొనాల్డ్ ట్రంప్ సుంకాల కారణంగా అమెరికా ప్రజలకు ఏదైనా లాభం జరిగిందా అంటే, లేదు కానీ ధరలు మాత్రం పెరిగి ఆర్థిక కష్టాలు మరింత పెరిగాయని అక్కడి ప్రజలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇన్‌స్టా గ్రామ్ యూజర్ మెర్సిడెస్ చాండ్లర్, వాల్‌మార్ట్‌లో ధరలు ఎలా పెరిగాయో ఒక వీడియోలో చూపించారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ధరల పెంపునకి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలే కారణమని చెబుతున్నారు. ఆ వీడియోకు ట్రంప్ టారిఫ్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నాయ్ అంటూ క్యాప్షన్ ఇచ్చిం ది. ఆమె వీడియోలో వాల్‌మార్ట్‌లోని బట్టల సెక్షన్‌లో తిరుగుతూ పాత ధరల ట్యాగ్‌లను కొత్త ధరలతో ఎలా రీప్లేస్ చేశారో చూపించింది. కొన్ని ట్యాగ్‌లు కొత్త ధరల స్టిక్కర్లు అతికించి ఉన్నాయి. ఫ్రెండ్స్, టారిఫ్ ఇప్పుడు యాక్టివ్‌గా పనిచేస్తున్నాయంటూ చాండ్లర్ చెప్పింది. ఉదాహరణకు ఒక చిన్న షర్ట్ ధర 6.98 డాలర్ల నుంచి 10.98కి పెరిగింది. అలాగే, ఒక బ్యాక్‌ప్యాక్ 19.97 డాలర్ల నుంచి 24.97కి చేరింది. అంటే 4 డాలర్లు పెరిగిందని ఆమె ఆశ్చర్యంగా చెప్పింది. మీరు నమ్మక పోతే మీ దగ్గరలోని వాల్‌మార్ట్ లేదా టార్గెట్‌కి వెళ్లి స్వయంగా చెక్ చేయాలని సవాల్ చేసింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కొందరు ట్రంప్ సుం కాలను విమర్శించారు. ఒక యూజర్ ఇప్పుడు మనం గొప్పగా ఉన్నామా అని ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ అగైన్ స్లోగన్‌ను ప్రస్తావించాడు. మరో యూజర్ అమెజాన్ టారిఫ్ ఛార్జీలను చెక్‌అవుట్‌లో చూపిస్తూ ట్రంప్ ఫైర్ అయ్యాడు. ట్రంప్ ఇంటర్నేషనల్ జోకర్ అని మరొకరు పోస్ట్ చేశాడు.

## బ్రిటన్ ఎఫ్ 35 విమానంలో సాంకేతిక సమస్య

**జపాన్‌లో అత్యవసర ల్యాండింగ్**



భారత్‌లో బ్రిటన్ యుద్ధ విమానం అత్య వసర ల్యాండింగ్ ఉదంతం మరువకు ముందే సరిగ్గా ఇలాంటి ఘటన మరొకటి వెలుగులోకి వచ్చింది. సాంకేతిక సమస్యల కారణంగా మరో బ్రిటన్ ఎఫ్-35 ఫైటర్ జెట్ జపాన్‌లో ఎమర్జెన్సీగా ల్యాండయింది. జపాన్ మీడియా ప్రకారం ఆదివారం కొగొషిమా ఎయిర్ పోర్టులో బ్రిటన్ విమానం అత్యవసరంగా దిగింది. బ్రిటన్ విమానం కోసం ప్రత్యేకంగా రన్ వేను కేటాయించడంతో ఇతర విమానాల రాకపోకలకు సుమారు 20 నిమిషాల పాటు అంతరాయం కలిగింది. ఉదయం 11.30 గంటల సమయంలో బ్రిటన్ విమానం అక్కడ దిగింది. ప్రస్తుతం అక్కడ బ్రిటన్, జపాన్, అమెరికాలు సంయుక్తంగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తున్నాయి. ఆగస్టు 4న మొదలైన ఈ జాయింట్ డ్రిల్స్ వచ్చే మంగళవారం వరకూ కొనసాగుతాయి. వెస్టర్న్ పెసిఫిక్‌కు చెందిన కేరియర్ స్ట్రైక్ గ్రూప్ ఇందులో పాలుపంచు కుంటోంది. జూలైలో బ్రిటన్‌కు చెందిన ఓ ఎఫ్-35 ఫైటర్ జెట్ తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా దిగిన విష యం తెలిసిందే. సాంకేతిక లోపం కారణంగా బ్రిటన్ పైలట్ ఈ ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేయాల్సి వచ్చింది.. ఆ తరువాత మరమ్మతులు ఆలస్యం కావడంతో దాదాపు నెలరోజుల పాటు విమానం భారత్‌లో ఉండి పోవాల్సి వచ్చింది. చివరకు ప్రత్యేక నిపుణుల బృందం భారత్‌కు వచ్చి మరమ్మతులు పూర్తి చేయడంతో ఎఫ్-35 మళ్లీ తిరుగు ప్రయాణ మైంది. అమెరికాకు చెందిన రక్షణ రంగ సంస్థ లాక్‌హీడ్ మార్టిన్ ఈ ఫైటర్ జెట్స్‌ను రూపొందించింది. అత్యంత శక్తిమంతమైన విమానంగా ఎఫ్-35 పేరు గడించింది. పొడ వు తక్కువగా ఉన్న రన్ వేలపై ల్యాండవడం, అవసరమనుకుంటే హెలికాప్టర్‌లా నిట్టనిలువు గా టేకాఫ్ చేసే సామర్థ్యం ఈ విమానాలకు ఉంది. వీటి ధర 90 మిలియన్ డాలర్ల నుంచి 110 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విమానం అభివృద్ధికి అమెరికా సుమారు 1.7 ట్రిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.

## అందుకే అమ్మకే అంకితం..


సుప్రీమ్ హీరో సాయిధరమ్ తేజ్‌కు తల్లంటే అమితమైన ప్రేమ. తాజాగా అతన్ని ఫిల్మ్‌ఫేర్ అవార్డ్ వరించింది. ఆ అవార్డు ను తల్లి చేతుల మీదుగా అందుకుని తల్లిపై ఉన్న ప్రేమను చాటి చెప్పాడు. రోడ్డు ప్రమాదానికి గురైన సమయంలో తనను కంటికి రెప్పలా కాపాడుతూ అమ్మ అండగా నిలిచింది. అందుకే అవార్డు అమ్మకే అంకితమని చెప్పాడు.

## బాలయ్యతో సినిమా..
# శ్రీను వైట్ల రియాక్షన్



యాక్షన్- కామెడీ చిత్రాలను తెరకెక్కించడంలో దర్శకుడు శ్రీను వైట్లది ప్రత్యేక శైలి. చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, మహేశ్‌బాబు.. ఇలా టాలీవుడ్ టాప్ హీరోలతో సినిమాలు తెరకెక్కించి, ప్రేక్షకులకు మంచి వినోదం పంచారు. బాలకృష్ణతో సినిమా చేయకపోవడానికి కారణమేంటన్న ప్రశ్నపై ఓ ఇంట ర్వ్యూలో స్పందించారు. బాలకృష్ణపై తనకు అభిమానం ఉందని, ఒకప్పుడు ఆయనతో సినిమా చేయాల్సి ఉన్నా సాధ్యపడలేదని తెలిపారు. భవిష్యత్తులో తప్పకుండా తెరకెక్కిస్తానన్నారు. బాలకృ ష్ణ నటించిన 'ప్రాణానికి ప్రాణం' సినిమాతోనే అప్రెంటిస్‌గా తన కెరీర్ మొదలైందని గుర్తు చేసుకున్నారు. 'ఢీ' సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. "ఢీ' సినిమాలో శ్రీహరి పాత్ర కీలకం. ఆయన లేరు కాబట్టి వేరొకరితో ఆ క్యారెక్టర్ను కొనసాగించలేం. అప్పట్లో సీక్వెల్ చేయాలనే ఆలోచన ఉన్నా ఆపేద్దామని నిర్ణయం చుకున్నా" అని క్లారిటీ ఇచ్చారు. 'విశ్వం' (గోపీచంద్ హీరో) సినిమాతో గతేడాది ప్రేక్షకులను మెప్పించిన శ్రీను వైట్ల.. ప్రస్తుతం పూర్తిస్థాయి కామెడీ సినిమా కథ రాస్తున్నట్టు తెలిపారు.

# నవంబరులో ముహూర్తం!
## మహేశ్-రాజమౌళి సినిమాపై ఆసక్తి



మహేశ్‌బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కలయికలో రూపొందుతున్న సినిమాపై ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ఆసక్తి వ్యక్తం అవుతోంది. శనివారం మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా ఓ కీలకమైన విషయాన్ని పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను నవంబరులో విడుదల చేయనున్నట్టు ఆయన ఎక్స్ ద్వారా వెల్లడించారు. చాలా రోజుల కిందటే మొదలైన ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి విషయాలు బయటికి రాలేదు. మహేశ్ అభిమానులు, ప్రేక్షకులు సామాజిక మాధ్యమాల్లో ఎప్పటికప్పుడు అప్డేట్స్ గురించి ఆరా తీస్తూనే ఉన్నారు. వాళ్లందరిలోనూ సంతోషాన్ని నింపేలా శనివారం ఓ ప్రీ లుక్ని పంచుకుంటూ, నవంబరులో ఇది వరకెప్పుడూ చూడని విధంగా లుక్ని విడుదల చేస్తామని రాజమౌళి తెలిపారు. ప్రీ లుక్ మెడలో వేలాడుతున్న త్రిశూలంతో పాటు, శివుడి ఇతర చిహ్నాలున్న దండ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "మేం చిత్రీకరణ ప్రారంభించి కొంతకాలం అయింది. ఈ చిత్రం గురించి తెలుసుకోవాలని ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు,మహేశ్ బాబు అభిమానులు ఆసక్తి కనబరుస్తున్నారు. అందుకు ఎంతో ఆనందంగా ఉంది. అయితే ఈ చిత్ర కథ, దాని పరిధి ఎంతో విస్తృతమైంది. విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి కొన్ని చిత్రాల్ని పంచు కున్నంత మాత్రాన న్యాయం జరగదని నేను భావిస్తున్నా. ఈ సినిమా ప్రపంచాన్ని, దాని లోతైన భావాన్ని సృష్టించే ప్రయత్నంలోనే ప్రస్తుతం మేమం తా ఉన్నాం. ఆ ప్రపంచాన్ని నవంబరులో ఆవిష్కరిస్తాం. అది ఇదివరకెప్పుడూ చూడని విధంగా ఉంటుంది. మీ అందరి ఓపికకి నా కృతజ్ఞతలు" అంటూ రాజమౌళి ఎక్స్‌లో పంచుకున్న పోస్ట్‌లో వెల్లడించారు. గ్లోబ్ ట్రాటర్... అనే ఉపశీర్షికతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రపంచాన్ని చుట్టేసే ఓ సాహసికుడిగా మహేశ్ బాబు ఇందులో కనిపించనున్నట్టు తెలుస్తోంది. ఆయన సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ ఓ కీలక పాత్రని పోషిస్తున్నారు. కె.ఎల్. నారాయణ నిర్మిస్తున్నారు. ఎం. ఎం. కీరవాణి స్వరాలు సమకూరుస్తున్నారు.

# తాత ఆశీస్సులు ఉన్నంతకాలం...



**● వార్ 2 ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్**

'తాత నందమూరి తారక రామారావు ఆశీస్సులు ఉన్నంత కాలం నన్ను ఎవరూ ఆపలేరు' అని యంగ్ టైగర్ ఎన్టీఆర్ అన్నా రు. హృతిక్‌తో కలిసి ఆయన నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్-2'. అయాన్ ముఖర్జీ దర్శకుడు. కియారా అద్వానీ కథా నాయిక. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైద రాబాద్‌లో నిర్వహించిన ప్రీ-రిలీజ్ వేడుకలో ఎన్టీఆర్ మాట్లాడారు. '25 సంవత్సరాలు క్రితం'కహోనా ప్యార్ హై'లో హృతిక్ డ్యాన్స్ చూసి మెస్మరైజ్ అయ్యాను. డాన్స్ అంటే నాకు మైఖేల్ జాక్సన్ మాత్రమే.ఇప్పుడు ఇండియాలో ఉన్న గొప్ప నటుల్లో హృతిక్ రోషన్ ఒకరు. ఇండియాలో గొప్ప డ్యాన్సర్ ఎవరంటే హృతిక్ రోషన్. ఆయనతో కలిసి డ్యాన్స్ చేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. అయితే ఇక్కడ మనకంటే గొప్ప డ్యాన్సర్లు ఉన్నారు. అది మనం అంగీకరించాలి. నేను ఇలాగే ఉంటా.. మీరు అలాగే ఉండండి (అభిమానులను ఉద్దేశించి) ఇది ఎన్టీఆర్ చేస్తున్న హిందీ సినిమానే కాదు, హృతిక్ చేస్తున్న తెలుగు మూవీ కూడా'సినిమా హిట్

### ఆయన మాట నమ్మకపోతే..

'వార్ 2'చేయడానికి ముఖ్య కారణం.. కథ, అందులో బలం, దర్శకుడు,ఇతర విషయాలు కాదు. 'నువ్వు ఈ సినిమా చేయాలి. మీ అభిమానులు గర్వపడేలా ఈ మూవీ తీస్తా' అని చెప్పి నాకు నమ్మకం కలిగించిన ఆదిత్య చోప్రా గారికి నా ధన్యవాదాలు. ఆయన మాట నమ్మకుండా ఉండి ఉంటే, మీ ముందు ఇంత గర్వంగా నిలబడి ఉండే వాడిని కాదు. యశ్‌రాజ్ ఫిల్మ్ యూనివర్స్‌లోకి నన్ను తీసుకున్నందుకు కృతజ్ఞతలు. నాకు ముంబై వెళ్లి ఉండటం అసలు నచ్చదు. కానీ నాకు యన హైద్రాబాద్‌లో ఉన్నట్లే అన్ని సదుపాయాలు సమకూర్చారు ఆదిత్యా చోప్రా. అయాన్ ముఖర్జీ తీసిన 'బ్రహ్మాస్త్ర'కు ఈవెంట్‌కు నేను అతిథిగా రావాలి. కానీ ఆ రోజు కుదరలేదు. ఇప్పుడు ఆయన సినిమా తీసి నాకు దర్శకుడిగా ఈ ఈవెంట్‌కు వచ్చాడు. కాలం ఎప్పుడు ఎలా ప్లాన్ చేస్తుందో ఎవరూ ఊహించలేం. ఇద్దరు స్టార్స్‌ను, పెర్‌ఫార్మర్స్ ను పెట్టుకుని మూవీని ఈ స్థాయిలో తీయడం నిజంగా అద్భుతం. ఈ సినిమా అద్భుత మైన అవుట్‌పుట్ రావడానికి అయాన్ ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపారు. ఎవరెన్ని కామెంట్స్ చేసినా 'వార్2' బొమ్మ అదిరి పోయింది. సినిమాలో ట్విస్ట్‌లు ఉన్నాయి. దయచేసి బయట పెట్టకండి. ఇందులో ఇద్దరం డాన్స్ చేసిన పాట ఎలా ఉంటుందో తెరపైనే చూడాలి'

### ఆ అభిమానితో మొదలై ఇక్కడిదాకా..

'బాద్‌షా' సినిమా ఈవెంట్‌లో ఓ అభిమాని తొక్కిసలాటలో మరణించాడు. అప్పటి నుంచి పబ్లిక్ ఈవెంట్‌లకు రావడం మానేశా. ఇప్పుడు 25 ఏళ్ల పూర్తి చేసుకున్న తరుణంలో మీ అందరిని కలవాలనీ, కృతజ్ఞతలు తెలపాలని వచ్చాను. దీనికి నాగవంశీ ఎంతో బలవంతపెట్టాడు. 25 ఏళ్ల క్రితం 'నిన్ను చూడాలని' చిత్రంతో నటుడిగా పరిచయమయ్యా. స్వర్గీయ రామోజీరావు గారు తన బ్యానర్‌లో నన్ను పరిచయం చేశారు. ఆ సినిమా ప్రారంభానికి నాతో అమ్మానాన్న తప్ప ఎవరూ లేరు. మెహిదీపట్నంలో ఇల్లు అయితే కాస్త దూరంగా అద్దెకు ఆఫీస్ తీసుకున్నా. అక్కడికొచ్చి మొదటిసారి నేను మీ అభిమానిని అనిఆదోనికి చెందిన ముజీబ్ వచ్చాడు. అప్పుడు మొదలైన నా జర్నీ 25 ఏళ్లు ఇక్కడి దాకా వచ్చింది.ఆ ఒక్కడి అభిమానం ఇంత మంది నా నా అభిమానులను సొంతం చేసింది. అది నా అదృష్టం. మీ ప్రేమ పెరుగుతూనే ఉంది తప్ప తగ్గలేదు. నాన్న హరికృష్ణ, అమ్మ షాలినిలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అలాగే నన్ను ఎంకరేజ్ చేసిన దర్శక-నిర్మాతలకు ధన్యవాదాలు. సినిమా షూటింగ్స్ తో నేను తీరిక లేకుండా ఉంటే ఇంటిలో ఉండి అన్ని చూసుకుంటున్న నా భార్య ప్రణతితో పాటు మా అబ్బాయిలు అభయ్ రామ్, భార్గవ్‌కి ప్రేమతో నా హగ్స్. ఇస్తున్నా. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా నా బాధలు, సంతోషాలు పంచుకుంటు న్నారు. జీవితాంతం మిమ్మల్ని ఆనందింపజేయడానికి శ్రమి స్తా. భవిష్యత్తులోనూ మనమందరం కలిసి ముందుకె ళ్దాం. అందరూ జాగ్రత్తగా ఇంటికి వెళ్ళండి' అని తారక్ అన్నారు.

## తారక్ మీకు అన్న..
# నాకు తమ్ముడు..

*చాలా నేర్చుకున్నా.. అదే ఫాలో అవుతా*
*వార్2 ఈవెంట్‌లో హృతిక్ రోషన్*

ఈ సినిమా జర్నీలో తారక్‌ను గమనించడమే కాదు.. అతని నుంచి చాలా నేర్చుకున్నా. సింగిల్ టేక్ ఆర్టిస్ట్ అతను. వందశాతం పెర్‌ఫెక్షన్ తో షాట్‌కి ఎలా వెళ్లాలో తారక్‌ని తారక్ నుంచి నేర్చుకున్నా. నా తదుపరి చిత్రాలకు అతని ఫార్ములానే ఫాలో అవుతా' అని హృతిక్‌రోషన్ అన్నారు.ఆయన కథానాయకుడిగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన చిత్రం'వార్-2'. జూ.ఎన్టీఆర్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆదివారం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ వేడక జరిగింది. హృతిక్ రోషన్ మాట్లాడుతూ "కొన్నేళ్ల క్రితం 'క్రిష్' సినిమా కోసం ఇక్కడికొచ్చాను. ఇక్కడి హాస్పిటాలిటీ, వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్, తెలుగులు చూపించిన ప్రేమ నాకెంతో నచ్చింది. నాలుగులో రోజుల్లో సినిమా వస్తుంది. యుద్ధానికిరెడీగా ఉన్నారా?' అంటూ అభిమానులలో ఉత్సాహం రేకెత్తించారు.

### తారక్‌ని చూశాక ఆ పెయిన్ కూడా లేదు..



'తారక్ మీకు అన్న.. నాకు తమ్ముడు.. మనమంతా బ్రదర్స్. ఒకే కుటుంబానికి చెందినవాళ్లం. మీ అభిమానానికి, మీ ఆహ్వా నానికి ఫిదా అయిపోయాను. యంగ్ టైగర్ ఫ్యాన్స్ గర్జన వినడా నికి ఇక్కడికి వచ్చాను. మీ అందరిని ఇలా చూడడం చాలా ఆనందంగా ఉంది. 25ఏళ్ల నా కెరీర్‌లో కొన్ని పాత్రలు నన్ను ఓ రేంజ్‌కి తీసుకెళ్లాయి. 'వార్ -2' మాత్రం టాప్‌లో ఉంటుంది. ఇందులో నేను పోషించిన కబీర్ పాత్రతో అందరూ లవ్‌లో పడతారు. అలాగే నా బ్రదర్ తారక్ నటన చూసి మరింత లవ్ చేస్తారు. యాక్షన్ సినిమాల కోసం మేం ఎంతో కష్టపడతాం. దెబ్బలు తగులుతాయి. నొప్పిని భరిస్తాం. నేను బాధతో విలవిలలాడుతుంటే, ఎన్టీఆర్ మాత్రం ఆ బాధను పంటి బిగువున పెట్టుకుని సీన్స్ చేశారు. ఈ సినిమా కోసం తారక్ చూపించిన డెడికేషన్, అతను పడిన కష్టం చూసి నాకు షూటింగ్‌లో పెయిన్ తెలియలేదు. ఈ జర్నీలో తారక్‌ను ఎంతో అబ్జర్వ్ చేశా. అతనిలో నన్ను నేను చూసుకున్నా. నాలోనూ తారక్ కనిపించాడు. సినీ రంగంలో మా ఇద్దరిదీ 25 ఏళ్ల జర్నీ. ఇండస్ట్రీలు వేరైనా ఇద్దరిదీ సింపుల్ జర్నీ. అతనిలో నేను బాగా గమనించిన విషయం ఏంటంటే.. ఒక టేక్ చేస్తాడు.. అదే ఫైనల్ అవుతుంది. (వన్ టేక్.. ఫైనల్ టేక్ స్టార్). తారక్‌ను గమనించడమే కాదు.. అతని నుంచి చాలా నేర్చుకున్నా. 99.99 శాతం కాదు వంద శాతం పెర్‌ఫెక్షన్‌తో షాట్‌కి ఎలా వెళ్లాలో తారక్‌ని చూసి నేర్చుకున్నా. సీన్ పండటం కోసం ఏమైనా చేసేస్తాడు. తీసిన సీన్ ఎలా వచ్చిందో చెక్ చేసుకోడు. ఎందుకంటే అది బాగా వస్తుందని అతనికి తెలుసు. అదే నేను తారక్ నుంచి నేర్చుకున్నా. నా తదుపరి చిత్రాలకు అతని ఫార్ములానే ఫాలో అవుతా. ఆయన మంచి నటుడే కాదు.. మంచి చెఫ్ కూడా. అతను చేసే బిర్యానీ అంటే నాకెంతో ఇష్టం' అని అన్నారు.